
WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, మార్చి 8, 2025 | సంపుటి - 21 | సంచిక 171 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ కావాలి
### అప్పుడే క్రీడాకారులకు అవకాశాలు

**హైదరాబాద్, నినాదం:**
ఓట్ల కోసం పథకాలు కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు క్రీడా పాలసీని ప్రకటించాలి. మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కనీసం ఇప్పటి నుంచయినా ప్రయత్నించాలి. బాల్యంలోనే క్రీడాంశాలపై మక్కువ కల్పించి ప్రత్యేక స్పోర్ట్స్ స్కూళ్లను తెలవాలి. అందుకు ఎంత ఖర్చయినా వెరవకుండా ముందుకు సాగాలి. ఇవాళ ఇంట్లో ప్రతి మగపిల్లాడికి బ్యాట్ పట్టడం తప్ప మరో క్రీడ తెలియకుండా పోతోంది. క్రికెట్ మాత్రమే కాదు.. బ్యాడ్మింటన్ సహా అనేక ఆటలు ఉన్నా యన్న సంగతి ముందుగా తెలియ చెప్పాలి. మన ఒకప్పుడు హాకీ క్రికెట్ కంటే మిన్నగా అభిమానుల ఆదరణకు నోచుకుంది కానీ.. తర్వాత భారత జట్టు ప్రదర్శన లాగే దానికున్న ఆదరణా పడి పోయింది.



# అమ్మే 'అఖిలం' నెరవేరిన సంకల్పం

- కృషి పట్టుదలకు ఆమే నిదర్శనం
- సివిల్స్ నుండి న్యాయశాస్త్రం వైపు
- అగ్రస్థానాన నిలిపిన దృఢ సంకల్పం
- సక్సెస్‌కు చిరునామా జూనియర్ సివిల్ జడ్జి అఖిల

కృషి పట్టుదలకు ఆమె నిదర్శనమైంది... కన్నవారి కలలను సాకారం చేసింది... అమ్మే అన్నింటికి 'అఖిల' మైంది.. దృఢ సంకల్పం ఆమెను అగ్రస్థానాన నిలిపింది. సంకల్పం నెరవేరడంతో సక్సెస్‌కు చిరునామా అయ్యింది. జూనియర్ సివిల్ జడ్జి అఖిల..



కుటుంబభారం మోసే తల్లి తన బిడ్డ తన కాళ్లపై తాను నిలబడి ఒక ఉన్నత స్థితిలో ఉండాలనే ఆశ ఉంటుంది. తల్లి ఆలోచన... ఆశయాన్ని అర్థం చేసుకున్న ఓ కూతురు ఆమె కలలకు సాకారం చేకూర్చింది. ఆడది అంటే అబల కాదని నిరూపిస్తూ తల్లి ప్రోత్సాహంతో ఉన్నతమైన హోదా కోసం ముందుకు సాగింది. జిల్లా కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా తల్లి గర్వపడేలా చేసింది. మహిళా దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అఖిల సక్సెస్ స్టోరీ మీ కోసం..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఆరాటపడుతూ ఉంటారు. పిల్లలను అగ్రస్థానంలో నిలుపాలని కలలు కంటూనే ఉంటారు. ఆడపిల్లల విషయంలో మరీ జాగ్రత్తలు తీసుకుంటారు. చిన్నతనం నుంచే వారికి తోడ్పాటునందిస్తూ ఉన్నత విద్యాభ్యాసం చేయిస్తారు. ఆడ పిల్లలు తమ తల్లిదండ్రుల కలలకు సాకారం చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకుంటే మరికొంత మంది పెండ్లి చేసుకుని వంటింటికే పరిమితమవుతారు. అయితే ఆడపిల్లల ఉన్నత స్థితికి ముఖ్యంగా తల్లి ప్రోత్సాహమే ఎక్కువగా ఉంటుంది.

**తల్లిదండ్రుల త్యాగం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అనే చిన్న పట్టణంలో ఒక మధ్యతరగతి కుటుంబమైన గంగినేని శ్రీనివాసరావు- పద్మ దంపతులకు 1996లో అఖిల జన్మించింది. తల్లిదండ్రులిద్దరూ అంతగా చదువు వైపు చూడకపోయినా వారికి స్పష్టమైన లక్ష్యం ఉండేది. తమ పిల్లలు ఉన్నత విద్యను పొందేలా చూసుకోవడం కోసం తమ కలలను త్యాగం చేశారు. వారికి మెరుగైన భవిష్యత్తును అందించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. అఖిల విషయంలో తల్లి పద్మ ప్రోత్సహం ఆమెకు ఉన్నత స్థితిని చేకూర్చింది.


తల్లిదండ్రులు పద్మ శ్రీనివాసరావుతో అఖిల

పాఠశాల విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు ఖమ్మంలో చదువుకున్నా ఆమె 2013లో విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ (ఆనర్స్) డిగ్రీని చదివి 2018లో పట్టభద్రుడయ్యారు. అఖిల విద్యా ప్రయాణంలో అన్ని సెమిస్టర్లలో స్థిరంగా తన బ్యాచ్‌లో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రపతి బంగారు పతకాన్ని సైతం పొందారు. 2021లో తన మొదటి ప్రయత్నంలోనే జేసీజే పరీక్షలను విజయవంతంగా ఉత్తీర్ణురాలై న్యాయ రంగంలో ఉద్యోగం సంపాదించారు.

**పెద్దపెద్ద కలలు కనమని ప్రోత్సాహం..**

తాము అంతంత మాత్రంగానే చదువుకున్నా తమ పిల్లలు ఉన్నతంగా చదువుకుని స్థిరపడాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. అఖిల తల్లిదండ్రులు సైతం ఒక నమ్మకంతో తమ బిడ్డకు ప్రోత్సాహం అందించేవారు. బంగారు భవిష్యత్ కోసం పెద్ద పెద్ద కలలు కనాలని, వాటిని సాధించుకోవాలంటూ ప్రోత్సహించేవారు. అధికారిక విద్య లేకపోయినా ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత స్థాయికి చేర్చాలనే కోరిక బలంగా ఉండేది. ఈక్రమంలో ఒక బిడ్డను ఇంజనీర్ చేశారు. మరో కూతురును జూనియర్ సివిల్ జడ్జిని చేశారు.

**అఖిల దృష్టి మరో వైపు...**

తల్లిదండ్రుల ప్రోత్సహంతో ఉన్నత చదువు చదువుకున్నా అఖిల దృష్టి మాత్రం వేరే విభాగంపై ఉండేది. తాను మొదట్లో సివిల్ సర్వెంట్ కావాలనే కోరుకునేది. ఆ దిశగానే చదువును కొనసాగింది. అయితే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదు. ఈ క్రమంలో తల్లి అఖిలను ఏ మాత్రం కృంగిపోకుండా ధైర్యం చెప్పి న్యాయశాస్త్రం అడుగులు వేయించింది. మొదట్లో చట్టం గురించి ఖచ్చితంగా తెలియదు. కానీ ఆమె జీఐటీఏఎం విశ్వ విద్యాలయంలో బీఏ, ఎల్ఎల్‌బీ ప్రోగ్రామ్‌లో చేరిన తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. కానీ తన తల్లిదండ్రులను గర్వపడేలా చేయాలనే దృఢ సంకల్పం ఆమె అడుగులు ముందుకు వేయించి చదువులో మునిగిపోయేలా చేసింది. ఐదు సంవత్సరాల్లో ప్రతి సెమిస్టర్‌లో అగ్రస్థానంలో నిలిచిన ఆమెకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే సమయానికి విశ్వవిద్యాలయం నుండి ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి బంగారు పతకం వరించింది.

**వద్దన్న వాళ్ళే అభినందిస్తున్నారు..**

మొదట న్యాయశాస్త్రాన్ని వృత్తిగా ఎంచుకున్నప్పుడు అఖిల బంధువులు, తన తండ్రి స్నేహితులు చాలా మంది నిరుత్సాహపరిచారు. అఖిల న్యాయశాస్త్రాన్ని ఎంచుకోవడానికి ఎందుకు అనుమతించారంటూ తన తండ్రినే ప్రశ్నించే వారు. ఒక అమ్మాయికి ఇది వృత్తి కాదు.. ఎవరూ ఆమెను వివాహం చేసుకోరంటూ చేసిన వ్యాఖ్యలు అఖిలనుఎంతో బాధించాయి. కానీ అఖిల ఎవరి మాటలు పట్టించుకోకుండా తన మార్గం, కలలపై దృష్టి పెట్టారు. మొదటి ప్రయత్నంలోనే జేసీజే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో ఆనాడు అవమానించినోళ్లే ఈనాడు అభిమానిస్తు న్నారంటూ అఖిల చెప్పారు.


భర్త కిరణ్ కుమార్‌తో అఖిల

## తల్లి కల నెరవేర్చడమే లక్ష్యం..

**- అఖిల, జూనియర్ సివిల్‌జడ్జి, జయశంకర్ భూపాలపల్లి**




జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తన ప్రయాణం ఇంకా ముగియలేదు. నా బలానికి మూలస్థంభమైన తన తల్లి కన్న కలను నెరవేర్చడమే లక్ష్యం. 2021లో వివాహం చేసుకున్నా మా అమ్మకు నాపై ఉన్న నమ్మకం వమ్ము కాలేదు. ఆనాడు జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకు చదువుకోవడానికి అమ్మే నన్ను ప్రోత్సహించింది. ఈనాడు నా భర్త, తండ్రి, అత్తమామల పూర్తి మద్దతులో నా వ్యక్తిగత జీవితాన్ని నా ఆశయాలతో సమతుల్యం చేసుకున్నా. హైకోర్టులో న్యాయవ్యాదిగా ప్రాక్టీస్ చేస్తున్నా నా భర్త నాకు గొప్ప మద్దతు స్తంభం. నా లక్ష్యం న్యాయమూర్తి కావాడమే.. అదే మా అమ్మ కల...దానిని సాకారం చేసి తీరుతా. మా కుటుంబంలో నేనే మొదటి న్యాయమూర్తి

నినాదం మార్కెట్ NINADAM MARKET

# ఈ పొదుపు చిట్కాలతో కోటీశ్వరులయ్యే చాన్స్

**- మహిళలకు మరింత ఉపయోగం**

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పొదుపునకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దీని ద్వారా ఆర్థిక భద్రత, భవిష్యత్తుకు భరోసా కలుగుతుంది. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకునేలా చేస్తుంది. అయితే పొదుపు ఎప్పుడు ప్రారంభించాలనే విషయంపై ప్రశ్నలు తలెత్తుతాయి. ఉద్యోగం రాగానే పొదుపును ప్రారంభించడం చాలా ఉత్తమం. ముఖ్యంగా మహిళలు ఈ ప్రణాళికను చాలా తొందరగా ప్రారంభించాలి. దీనికోసం సరైన స్టాక్, మ్యూచువల్ ఫండ్స్ ను ఎంపిక చేసుకోవడమే కాదు. కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో మహిళలు తమ వయసు ప్రకారం పొదుపు ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. చదువు పూర్తయి ఉద్యోగంలో చేరే వయసు ఇది. ఈ సమయంలో యువతకు చాలా ఆర్థిక స్వేచ్ఛ ఉంటుంది. ఉద్యోగ రీత్యా ఇంటికి దూరంగా ఉండే పరిస్థితి కలుగుతుంది. ప్రతినెలా చేతికి జీతం అందుతుంది. ఇదే సమయంలో ప్రలోభాలు, అధిక ఖర్చులకు దూరంగా ఉండాలి. పొదుపు చేయడాన్ని మొదలు పెట్టాలి. ప్రతి నెలా రూ.10 వేలు చొప్పున స్టాక్స్ లో పెట్టుబడి పెడితే 20 ఏళ్లకు సుమారు రూ.ఒక కోటి వరకూ దాచుకోవచ్చు. కానీ ఆ సమయంలో వీరు డబ్బులను దుబారా చేసి, మరో పదేళ్ల తర్వాత పొదుపు ప్రారంభిస్తే కేవలం రూ.23 లక్షలు మాత్రమే దాచుకోగలరు. అయితే చాలామంది బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయడానికి ఆసక్తి చూపుతారు. ఇంట్లోని పెద్దవారు కూడా అలాగే చేయాలని సలహా ఇస్తారు. కానీ 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు ఎస్ఐపీ (సిప్)ని



ప్రారంభించవచ్చు. అవి దీర్ఘకాలంలో అత్యధిక రాబడి ఇస్తాయి.

**పెళ్లయిన మహిళలు**

పెళ్లి అనేది జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. వివాహ సంబంధాల సమయంలో డబ్బు విషయాలను మాట్లాడటానికి మహిళలు సంకోచిస్తారు. కానీ భాగస్వామి ఆర్థిక జీవితం, అలవాట్ల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. ఎందుకంటే భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఇద్దరికీ క్రమశిక్షణ, పొదుపు ఉండాలి. దానికి అనుగుణంగా పొదుపు ప్రణాళికలు అమలు చేయాలి.

**30 ఏళ్ల వయసులో..**

30 ఏళ్లు వచ్చేసరికీ సంపదను పెంచుకునే చర్యలను వేగవంతం చేసుకోవాలి. దాని కోసం పెట్టుబడులను పెంచాలి. ముందుగా కనీసం ఆరు నెలల నుంచి తొమ్మిది నెలల ఖర్చులకు సరిపడే డబ్బులను ఉంచుకోవాలి. ఇల్లు కొనుగోలు చేయాలంటే దాదాపు 40 శాతం డౌన్ పేమెంట్ మీ వద్ద ఉండాలి. భాగస్వామితో కలిసి రుణం తీసుకుంటే, ఈఎంఐలను సమానంగా జమ చేయాలని నిర్ణయించుకోవాలి. అలాగే మీపై ఆధార పడిన తల్లిదండ్రుల బాధ్యతలు తీసుకోవాలి. వారికి ఆరోగ్య బీమా తీసుకోవాలి. పిల్లల చదువులు, ఉద్యోగ విరమణ ప్రణాళికలను రూపొందించుకోవాలి. వీటి కోసం మీ ఆర్థిక ప్రణాళికాదారుడిని సంప్రదించాలి. దీర్ఘకాలిక లక్ష్య విలువలు చాలా పెద్దవిగా ఉంటాయి. కాబట్టి మీ కార్పస్ లో దాదాపు 30 శాతం ఈక్విటీ కేటాయింపు ఉండేలా చూసుకోవాలి.

**40 ఏళ్ల వయసు వస్తే..**

40 ఏళ్ల వయసు వచ్చిన సంపదన పెంచుకునే మరిన్ని మార్గాలను ఆలోచించాలి. ఉద్యోగ విరమణ వయసు 50 ఏళ్లు అయితే రుణాలను తీసుకోవడం మానివేయాలి. సాధ్యమైనంత పొదుపు పెంచుకుంటూ వెళ్లాలి. ముఖ్యమైన విషయం ఏమిటంటే పొదుపు చేయడంలో తోటి వారితో పోటీ పడనవసరం లేదు. మీకు వచ్చిన ఆదాయానికి అనుగుణంగా ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా పిల్లల చదువు, వివాహాల ఖర్చులు మీ పదవీ విరమణ కార్పస్ ను తగ్గిస్తాయి. కాబట్టి పక్కాగా ఆర్థిక ప్రణాళికలు అమలు చేయాలి.




# పోస్టాఫీస్ స్కీమ్స్‌తో రూ. 1.5 లక్షల పన్ను ఆదా చేయొచ్చు

పోస్టాఫీసు గురించి తెలియనివారుండరు. ఇప్పటికే చాలా మంది పోస్టాఫీసు పథకాలలో పెట్టుబడి పెట్టుంటారు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టి దీర్ఘకాలంలో అధిక లాభాలను సంపాదించే పథాకాలు ఎన్నో ఉన్నాయి. హామీ ఇవ్వబడిన ఆదాయంతో పాటు, కొన్ని పథకాలకు పన్ను ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ పథకాలు నిర్దిష్ట కాలానికి నిర్దిష్ట వడ్డీ రేట్లకు స్థిర రాబడిని కలిగి ఉంటాయి. పోస్టాఫీసు పథకాలలో చిన్న మొత్తాలను పొదుపు చేయడం ద్వారా, మీరు దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో ఆదాయాన్ని సంపాదించవచ్చు. పన్ను ఆదా చేయడమే కాకుండా మంచి రాబడిని అందించే పోస్టాఫీసు పథకాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

గోరంత పెట్టుబడితో కొండంత లాభం.. ఈ 5 పోస్టాఫీస్ స్కీమ్స్‌తో రూ. 1.5 లక్షల పన్ను ఆదా చేయొచ్చు.. పొదుపు పెట్టుబడుల కోసం మార్కెట్లో అనేక ప్రణాళికలు ఉన్నాయి. అయితే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు (పీవోఎస్ఎస్) సురక్షితమైన పెట్టుబడి సాధనాలు. ఇక్కడ, మీ పెట్టుబడిని కేంద్ర ప్రభుత్వం రక్షిస్తుంది. మీకు హామీ ఇవ్వబడిన ఆదాయం కూడా లభిస్తుంది. ఇది కాకుండా, కొన్ని పోస్టాఫీసు పథకాలకు పన్ను ప్రయోజనాలు ఉన్నాయి. పాత పన్ను వ్యవస్థలోని సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు పొందే అవకాశం ఉంది. పోస్టాఫీసు పథకాలలో సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు పొందవచ్చు. అంతేకాకుండా, ఈ పెట్టుబడులలో ఎటువంటి రిస్క్ లేనందున చాలా మంది ఈ పథకాలలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతారు. పన్ను ఆదా చేసే పోస్టాఫీసు పథకాల గురించిన పూర్తి సమాచారమిది..

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్):**

ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గొప్ప పథకం. ఇక్కడ మూడు రకాల పన్ను మినహాయింపులు ఉన్నాయి. పెట్టుబడి డబ్బుకు పన్ను మినహాయింపు కూడా ఉండవచ్చు. ఇంకా, వడ్డీ ఆదాయం మరియు మెచ్యూరిటీ ఆదాయంపై ఎటువంటి పన్ను లేదు. మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 తో పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు. మీరు సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.10 శాతం. ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు 15 సంవత్సరాల పాటు నిరంతరంగా చేయాలి.

**జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం (ఎన్ఎస్‌సీ):**

ఈ పథకం హామీ ఇవ్వబడిన ఆదాయంతో పాటు ఎన్నో పన్ను ప్రయోజనాలను కూడా ఇస్తుంది. ఇక్కడ కూడా సంవత్సరానికి రూ.1.50 లక్షల వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు పొందే అవకాశం ఉంది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం రూ. 1000 పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ట పెట్టుబడికి పరిమితి లేదు. ఈ ప్రాజెక్టు వ్యవధి ఐదు సంవత్సరాలు. ప్రస్తుత వడ్డీ రేటు 7.70%, మరియు వడ్డీ ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. అయితే, సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను లేదు.


**సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై):**

ఇది మహిళల కోసం ఒక ప్రత్యేక పథకం. ఇక్కడ పన్ను మినహాయింపులు కూడా ఉన్నాయి. మీరు దీనిలో సంవత్సరానికి కనీసం రూ. 250 పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో మీరు సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.50 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు. ఇక్కడ కూడా, వడ్డీ ఆదాయం మరియు మెచ్యూరిటీ ఆదాయంపై ఎటువంటి పన్ను లేదు. సంవత్సరానికి రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులను సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపుగా క్లెయిమ్ చేయవచ్చు.

# పర్యావరణ పరిరక్షణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం

- **ఈ నెలాఖరుకు అందుబాటులోకి హైడ్రోజన్ ఇంజిన్**

భారతదేశంలో చౌకైన రవాణా సాధనంగా భారత రైల్వేలు ఏళ్లుగా ప్రజాదరణ పొందుతున్నాయి. ముఖ్యంగా దూరప్రాంత ప్రయాణాలు అంటే ప్రజలు రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. అయితే మారుతున్న టెక్నాలజీకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ రైలు ఇంజిన్‌ల కంటే ఇటీవల హైడ్రోజన్ ఇంజిన్లతో నడిచే రైళ్లపై రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. ఈ నెలాఖరు నుంచి హైడ్రోజన్ ఇంజిన్‌తో నడిచే రైలును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. స్థిరమైన ప్రజా రవాణా దిశగా భారత రైల్వేలు మార్చి 31 నాటికి దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధనంతో నడిచే రైలును ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశాన్ని జర్మనీ, ఫ్రాన్స్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలతో పాటు గ్రీన్ మొబిలిటీ దేశాల సరసన చేరుస్తుంది. రైల్వే మంత్రిత్వ శాఖ 2023-24లో 35 హైడ్రోజన్ ఇంధన సెల్ ఆధారిత రైళ్ల సముదాయాన్ని అభివృద్ధి చేయడానికి రూ.2,800 కోట్లు




కేటాయించింది. ఈ రైళ్లకు సంబంధించిన స్పెసిఫికేషన్లను రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ అభివృద్ధి చేసిందని, ఈ సాంకేతికత పూర్తిగా భారతదేశంలోనే తయారైందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తుతం ఈ రైలును నిర్మిస్తోంది. ఈ రైలు తయారీ పూర్తయిన తర్వాత ఉత్తర రైల్వేకు సంబంధించిన ఢిల్లీ డివిజన్ ద్వారా జింద్-సోనిపట్ మార్గంలో దాదాపు 89 కి.మీ.ల దూరం నడుస్తుంది. డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ర్యాక్‌పై హైడ్రోజన్ ఇంధన సెల్‌ను రెట్రోఫిట్ చేయడం ద్వారా పైలట్ ప్రాతిపదికన మొదటి హైడ్రోజన్ రైలు అభివృద్ధి కోసం భారత రైల్వేలు అత్యాధునిక ప్రాజెక్టును చేపట్టాయని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ రైలుకు సంబంధించిన స్పెసిఫికేషన్లను రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తయారు చేసింది. ఇది ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత పొడవైన హైడ్రోజన్ రైలుగా ఉండనుంది. ఇది ప్రపంచంలోనే అత్యధిక శక్తితో నడిచే హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఈ హైడ్రోజన్ రైలు అద్భుతమైన 1,200 హార్స్‌పవర్‌తో నడుస్తుంది. ఇతర దేశాలలో నడుస్తున్న ఇలాంటి హైడ్రోజన్ రైళ్ల బలం కంటే రెట్టింపు కంటే ఎక్కువ అని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హైడ్రోజన్-శక్తితో నడిచే రైళ్లలో చాలా వరకు 500 నుంచి 600 హెచ్‌పీ మధ్య సామర్థ్యం కలిగిన ఇంజిన్‌లను కలిగి ఉంటాయి. కానీ భారతదేశంలో అభివృద్ధి చేసిన హైడ్రోజన్ రైలు వాటన్నింటినీ అధిగమిస్తుంది. ఈ రైలు ఇంధన కణాలను ఉపయోగించి నడుస్తుంది. ఇవి హైడ్రోజన్, ఆక్సిజన్‌లను కలపడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. ఉప ఉత్పత్తిగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తాయి. ఈ రైలుతో పాటు హైడ్రోజన్‌ను రీఫిల్ చేయడానికి ఏకకాలంలో ఆన్-గ్రౌండ్ మౌలిక సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ హైడ్రోజన్ ఉత్పత్తి-నిల్వ-పంపిణీ సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యామ్నాయ ఇంధన ఆధారిత రైలు ప్రయాణంలో పురోగతి సాధించడంపై భారత రైల్వేల నిబద్ధతను ఈ ప్రాజెక్ట్ మరింతగా నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మార్చి 8, 2025 | సంపుటి - 21 | సంచిక 171 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




10లో

## 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు.

## మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

- రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి
- ఫిమేల్ సేఫ్టీలో ముందున్న టీమ్స్




10లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

అమెరికా నుంచి వేరే దేశానికి వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్

వివరాలు 10లో

## మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

- మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు
- మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క



వివరాలు 10లో

## ఉమ్మడి రాష్ట్రంలో చూసిన కష్టాలు మొదలు

- మండుటెండలు రాకముందే.. నీటికష్టాలు
- మంచినీటి కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ విఫలం
- మాజీమంత్రి హరీశ్‌రావు



వివరాలు 10లో

ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామ రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం

10లో




## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

హైదరాబాద్, నినాదం:

అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## త్వరలోనే హామీలు పూర్తి చేస్తాం

- అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



ఖమ్మం, నినాదం:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు.

▸▸తరువాయి 10లో

## ఎన్టీపీసీలో ఇంటిదొంగలు

బూడిద బుక్కుతున్న అధికారులు

- ఏబీసీని ముందుంచి భారీ దందా
- టెండర్లు పొందిన ఏజెన్సీలకు సున్నం
- సంస్థ ఖజానాకు రూ 20 కోట్ల నష్టం

నినాదం




10లో

గోదావరిఖని,మార్చి07(నినాదం):

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) సంస్థలో వింత చోటుచేసుకుంది.ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడనేదానికి ఈ సంస్థ కిందిస్థాయి అధికారులు ఉదాహరణగా నిలిచారు.నేరుగా సంస్థకు చేకూరే ఆదాయాన్ని స్థంబింపజేసి సొంత సంపాదనకు తెరలేపారు.అధికారికంగా అప్పజెప్పిన టెండర్ల ఆపరేషన్ సైతం నిలిపివేయించి దళారుల ద్వారా సొంత దుకాణం తెరిచారు.ఇంకా చెప్పాలంటే ఉచితంగా లభించే బూడిదకు రూ 04 నుండి 09 వేల వరకు స్పెషల్ సుంకం వేసి కోట్ల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు. వినడానికి ఇది వింతలా ఉన్నా, వెళ్లి చూస్తే అక్షరాలా నిజమనే తేలుతుంది.

# దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

## డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు

ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీ,మార్చి7(నినాదం):

డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.

తరువాయి 10లో



# నియోజకవర్గాలు ఒక్కటీ తగ్గవు

త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు.

హైదరాబాద్, నినాదం:

కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడిరచారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ

తరువాయి 10లో



- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

## 10న గ్రూప్1 ఫలితాలు వెల్లడి

- ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

వివరాలు 10

హైదరాబాద్, నినాదం:

గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్–1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్–1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్–2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్–3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు.

# మద్యనిషేధంపై మాట్లాడే హక్కు మీకెక్కడిది

- కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన చరిత్ర మీది
- మండలిలో ఎదురుదాడికి దిగిన మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని, జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారన్నారు. బెల్టు దుకాణాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోం దని, నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం అని తెలిపారు. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేమని, ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ అని మంత్రి పేర్కొన్నారు. శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. 'గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ తాగి చాలామంది చనిపోయారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారు. గతంలో మద్య నిషేధంపై మీ నాయకుడితో మాట్లాడారా?. మద్యంపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. మద్యపాన నిషేదం చేస్తామని చెప్పి చేశారా?. దశల వారీగా మారుస్తామన్నారు? మార్చారా?. మద్యం షాపులు తాకట్టు పెట్టి అప్పులు కూడా తెచ్చారు. బెల్టు దుకాణాలపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేము.. ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ' అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రభుత్వంలో 66,967 బెల్టు షాపులు ఉండేవని ఆయన చెప్పారు. మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైకాపా నేతలకు లేదన్నారు. గతంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై దర్యాప్తు జరుగుతోంది' అని కొల్లు రవీంద్ర చెప్పారు.

# టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు

- విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తాం
- అసెంబ్లీలో సభ్యులకు మంత్రి నారాయణ సమాధానం

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని మంత్రి నారాయణ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. ఈ బాండ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తామ న్నారు. వాటి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయి. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉంటే.. రూ.754 కోట్లకు బాండ్లు ఇచ్చారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. ప్రస్తుతం 965 టీడీఆర్ బాండ్లు పెండింగ్ లో ఉన్నాయి. మూడు నెలల్లోపు వీటి అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తాం' అని నారాయణ తెలిపారు. విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు. రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలు జరగడంతో తాము వచ్చిన తర్వాత ఐదు నెలలు బాండ్లు జారీ నిలిపివేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మూడు నెలల్లోగా టీడీఆర్ బాండ్ల అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ కింద చేపట్టిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. 2007లో ఎంఐజీ ఇళ్లు అభివృద్ధి చేసేలా రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ తీసుకొచ్చామన్నారు. అనంతపురం, కర్నూలులో ప్రాజెక్ట్ పూర్తి అయిందని... మిగిలిన చోట్ల పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 571.69 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోందని తెలిపారు. ధరల విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పలు ప్రతిపాదనలు ఇచ్చిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను రద్దు చేయాలంటే న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్ట్ అమల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

- జనసేన తరపున నాగబాబు నామినేషన్
- నాగబాబు అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్



**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్‌లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి.. మిగిలిన ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్‌లను స్వీకరిస్తారు. మార్చి 11న ఉదయం 11 గంటలకు నామినేషన్‌ల పరిశీలన, మార్చి 13న మధ్యాహ్నం 3 గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.



# స్థానిక సమస్యలపై సీపీఎం పోరుబాట

**- సైకిల్ యాత్రతో ప్రజలతో మమేకం**

**కాకినాడ, మార్చి7(నినాదం న్యూస్) :** స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్స్య కారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడకు సముద్రం అతి సమీపంలో ఉన్న 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, పరిహారం అందించాలని అన్నారు. మండుటెండలో సైతం సైకిల్ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్ నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సైకిల్ యాత్ర కాకినాడ నుండి బయలుదేరి ఈరోజు, రేపు తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలాల్లో, పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడిచినా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి లేదని, ధరలు అదుపులో ఉండడం లేదన్నారు. మరొకవైపు కరెంట్ చార్జీల భారాలు విపరీతంగా వేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ గురించి గొప్పగా చెప్పడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి తీవ్రత పెరగకుండానే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రజలంతా తమ సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుండి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి లతో పాటు డి. క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె. సింహాచలం, కె. వీరబాబు, కె. సత్తిరాజు, మలకా రమణ, మేడిశెట్టి వెంకట రమణ, టి. రాజా, జయరాం, భూలక్ష్మి, రెడ్డి, రామకృష్ణ , సుబ్రహ్మణ్యం, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో పేర్ని నానికి ఊరట

**- ముందస్తు బెయిల్ ఇచ్చిన కోర్టు**

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కి హైకోర్టు లో ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో ముందుస్తు బెయిల్ మంజూరు అయింది. పేర్ని నాని కుటుంబ సభ్యులకు సంబంధించిన గోడౌన్ల నుంచి కోట్ల రూపాయల విలువైన బియ్యం మాయం అవ్వడంపై మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ 6గా పేర్ని నానిని చేర్చారు.÷ఔటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రేషన్ బియ్యం మాయంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతోందనే ఆరోపణల నేపథ్యంలో.. తనిఖీలు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో మాజీమంత్రి పేర్ని నాని పేరు తెరపైకి వచ్చింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. పేర్ని నాని కుటుంబానికి చెందిన మచిలీపట్నంలోని గోదాముల్లో.. రేషన్ బియ్యం తగ్గినట్టు అధికారులు గుర్తించారు. దీంతో కేసు నమోదు చేశారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | పంపిన డిమాండ్ నోటీస్ తేదీ & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేదీ |
| --- | --- | --- | --- | --- |
| 1 | అర్ల సుబ్రమణ్యం, అర్ల సుబ్బ రత్నమ్మ & కొర్రపాటి శివ కుమార్/ NLAP0036009130/కడప | ఆంధ్రప్రదేశ్, పిన్: 516172, పి.ఓ. మైదుకూర్, వై.ఎస్.ఆర్. కడప జిల్లా, మైదుకూరు మండలం, విశ్వనాథపురం పంచాయతీ, ఓనిపెంట యొక్క గ్రామ పరిధిలోని జంగం పల్లె, సర్వే నెం. 64, అసెస్‌మెంట్ నెం.550, వార్డు నెం.01, డి/నెం: 1/550. | 21-08-2024 & Rs.5,89,504/- | 06-03-2025 |

తేది: 08-మార్చి-2025, ప్రదేశము: కడప
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


# రెస్ట్ తీసుకుంటారా.. సస్పెండ్ చేయించమంటారా

- మంత్రి నిమ్మలతో లోకేశ్ ఆసక్తికర సంభాషణ

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మంత్రి నిమ్మల రామానాయుడు అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. సెలైన్ బాటిల్ చేతికి పెట్టినప్పుడు వినియోగించే కాన్యులాతో ఆయన సభకు వచ్చారు. ఈక్రమంలో మంత్రి నారా లోకేశ్ ఆయనతో సరదాగా మాట్లాడారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే సస్పెండ్ చేయిస్తానని చమత్కరించారు. విశ్రాంతి తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని వ్యాఖ్యానించారు. నిన్నటితో పోలిస్తే.. ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది అని నిమ్మల బదులిచ్చారు. ఆరోగ్యం సహకరించడం తోనే అసెంబ్లీకి వచ్చానని పేర్కొన్నారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుంద ని నిమ్మలకు మంత్రి లోకేశ్ సూచించారు. ఆయన విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్‌ను కోరారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తానంటే.. సస్పెండ్ చేస్తా అని మంత్రి నిమ్మల రామానాయుడును ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ సరదాగా అన్నారు. రెస్ట్ తీసుకుంటారా?.. సభ నుంచి సస్పెండ్ చేయించాలా అని నిమ్మలను అడిగారు. అన్నా.. కొంచెం రెస్ట్ తీసుకోండి అంటూ నిమ్మలకు లోకేశ్ సూచించారు. మంత్రి నిమ్మల అనారోగ్యంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. మీకు నిత్యం క్లళెదుట పోలవరం ప్రాజెక్ట్.. నాకు ఏమో పాఠశాలల అభివృద్ధి కనిపిస్తుంటుంది. మీరు రెస్ట్ తీసుకోకోకుంటే మీకు యాపిల్ వాచ్ కొనిచ్చి.. మీ స్లీపింగ్ టైం వాచ్ చేపిస్తా' అని మంత్రి నిమ్మల రామానాయుడుతో మినిస్టర్ నారా లోకేశ్ సరదాగా అన్నారు. 'నిన్నటితో పోలిస్తే ఇవాళ ఆరోగ్యం బాగానే ఉంది. ఆరోగ్యం సహకరించడంతోనే అసెంబ్లీకి వచ్చా' అని నిమ్మల బదులిచ్చారు. ప్రశాంత నిద్ర వల్లే ఆరోగ్యం కుదుటపడుతుందని నిమ్మలకు లోకేశ్ సూచించారు.

# విపక్ష హోదా వైకాపా హక్కు

- అది కావాలంటే జనసేన కూటమి నుంచి వైదొగాలి
- బాబు సంపద సృష్టి గాలి మాటలు
- మీడియా పాయింట్ వద్ద బొత్స ఘాటు విమర్శలు



**అమరావతి,మార్చి7(నినాదం న్యూస్) :** ఏపీ శాసన మండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనా రాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యా పరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బ్జడెల్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. రూ.322 కోట్ల బ్జడెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ అఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేక పోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు.. అలా చూసినా 6300 కోట్లు కేటాయించారు.. కావాల్సింది 7500 కోట్లు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.. అడిగితే ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి ఊసే బ్జడెట్ లేదు.. ఆడబిడ్డ నిధి లేదు. 50 ఏళ్లకు పెన్షన్ లేదు. బుల్డోజర్ ప్రభుత్వం.. మాట్లాడితే లాక్కొని వెళ్ళిపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు పెడితే ప్రభుత్వానికి 30 శాతం మాత్రమే భారం.. అది కూడా పెట్టలేకపోయారని బొత్స అన్నారు. చిత్తశుద్ధి, కమిట్మెంట్, చేద్దామనే ఉద్దేశ్యం కూడా లేదు. 93వేల కోట్లు 10 నెలల కాలంలో అప్పులు చేశారు.. మార్క్‌ఫెడ్ నుండి 13వేల కోట్లు అప్పులు చేశారు. సత్యదూరమైన మాటలు, కించపరిచే మాటలు, ఏం మాట్లాడకపోయిన మధ్యలో ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. 25వేల కోట్లు బకాయిలు, ఐఆర్, పీఆర్సీ ఇస్తామని చెప్పారు.. ఒక్కటీ అమలు చేయలేదు. జీతాలు కూడా ఒకటో తేదీన పడడం లేదు. సంపద సృష్టి చేస్తామని ఎక్కడ చేస్తున్నారని అన్నారు. చెత్తపన్ను రద్దు చేశారు.. కానీ చెత్త ఎత్తడం లేదు. 80 వేల టన్నులు చెత్త పేరుకుపోయింది. రైతుల సమస్యలపై మాట్లాడితే భరించే పరిస్థితి లేదు. కూటమి సభ్యుల మాదిరిగా అనుకూలంగా మాట్లాడాలి.. భజన చేయాలి అనుకొంటున్నారు. సభలో జరిగిన తీరును ఖండిస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మేము ఉండాలి. కోటి 15లక్షల లబ్దిదారులు ఉంటే 85 లక్షల మందికి కేటాయించారు. వాళ్ళు చెప్పిన అప్పులు అన్ని కూడా కూటమి ప్రభుత్వం లో చేసిందే. మా ప్రభుత్వ హయంలో 59వేల కోట్లు అత్యధికంగా చేసింది. పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారు. మేము విధ్వంసం చేస్తే అప్పు ఎలా పుట్టింది?. ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని తెలిపారు.

# దమ్ముంటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

- బయట మీడియాతో ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు
- పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణం
- వైకాపా తీరుపై మండిపడ్డ జనసేన ఎమ్మెల్యేలు

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతు న్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటి దని.. కూటమి ఇండియా లాంటి దంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లా డాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లా డడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవా ణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.. డయా ఫాంవాల్ అంటే ఏంటో తెలియదు నీకు' అంటూ అంబటిని ప్రశ్నించారు. కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులాకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత.. లేనప్పుడు ఆస్తులెంత అని నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడ దల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.. ఈ ఆరు నెలల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు పవన్ కళ్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని... వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

## విద్యుత్ వ్యవస్థను నాశనం చేసిన వైసీపీ

**- వారే మళ్లీ ఇక్కడ ప్రశ్నలు అడగడం దారుణం**
**- మండిపడ్డ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరో పణలు చేశారు. వైసీపీ నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలపై వాళ్లే ధర్నాలు చేసి, ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన పలు విషయాల గురించి అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. 2022-23,2023-24 సంవత్సరాలకు గానూ వైసీపీ ప్రభుత్వం రూ.15 వేల కోట్లు భారం మోపిందని చెప్పారు. 2014-19 వరకు టీడీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. మిగులు విద్యుత్‌తో రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. జగన్ అనాలోచిత చర్యలతో నాడు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ధ్వజమెత్తారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని మండిపడ్డారు. గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేశామని తెలిపారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోళ్లు భారీగా తగ్గాయన్నారు. జెన్‌కో నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ... విద్యుత్ కొనుగోళ్లకు చెక్ పెడుతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసెంబ్లీ, శాసన మండలిలో వైసీపీ నాయకులు ప్రశ్నలు అడుగుతున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# వైఎస్ వివేకా వాచ్‌మెన్ హత్యపై కేబినేట్‌లో సుదీర్ఘ చర్చ

- జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఎం చంద్రబాబు
- సాక్షులు వరుసగా చనిపోవడం వెనక కుట్ర ఉందన్న అనుమానం

**అమరావతి, మార్చి7(నినాదం న్యూస్) :** వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని ప్రస్తావనకు వచ్చింది. 2019, మార్చి 15వ తేదీ తెల్లవారుజామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి.. తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో.. ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని మీడియాలో ప్రకటించారు. అంతేకాదు.. ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే.. ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి.

ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే వైఎస్ వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న తన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది. ఆ క్రమంలో ఆమెతోపాటు తన తల్లి, వైఎస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసు సీబీఐ చేతిలోకి వెళ్లింది. అయితే ఈ హత్య కేసులో ప్రధాన సాక్షులుగా ఉన్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మరణించారు. ఈ నేపథ్యంలో సీఎంచంద్రబాబు పైవిధంగా స్పందించారు.

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్, గుజరాత్, పిన్‌కోడ్- 380009.
బ్రాంచ్ : శ్రీబాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

(అనుబంధం-IV) **స్వాధీనతా ప్రకటన** రూల్ 8(1) చూడండి (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **రుణ ఖాతా నెం.లు: 26715747** కి సంబంధించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు **1) ఎస్ఎల్‌జి బ్రాండ్,** 19-ఎ, జనప్రియ అపార్ట్‌మెంట్స్, జి-ఫ్లోర్, బృందావన్ కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్-500035, తెలంగాణ మరియు ఫ్లాట్ నెం.124బి, బికె నెం.4, ఇం.నెం. 10-6-274/124/2, జనప్రియ అపార్ట్‌మెంట్స్, 625. చ.అ.లు, విస్తీర్ణము 19.928 చ.గ.లు. ఎస్.వి.నెం. 54, 55, లింగోజిగూడ, సరూర్‌నగర్, హైదరాబాద్-500035. **2.) చేదుదుపు సంధ్య,** ఫ్లాట్ నెం.124బి, 4వ బ్లాక్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, బృందావనం కాలనీ సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. **3) చేదుదుపు శ్రీనివాస్,** ఫ్లాట్ నెం.124బి, 4వ బ్లాక్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, బృందావనం కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 06-12-2024 నాటికి రూ.29,02,039.67 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల రెండు వేల ముప్పై తొమ్మిది మరియు పైసలు అరవై ఏడు మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **2025వ సంవత్సరము, మార్చి 6వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.29,02,039.67 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల రెండు వేల ముప్పై తొమ్మిది మరియు పైసలు అరవై ఏడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**సెక్యూరిటీలు-1 యొక్క షెడ్యూల్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, లింగోజిగూడ గ్రామం, సాయి నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 54 మరియు 55లలోని 19.92 చ.గ.లు లేదా 16.68 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "జనప్రియ ఫ్లాట్స్"లోని 625.00 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన బ్లాక్ నెం.4 లోని ఇంటి నెం. 10-6-274/19/1 (పిటిఐఎన్ నెం.1031000778) గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 19-ఎ యావదాస్తి. ఉత్తరం: 7.3 మీటర్ల వెడల్పు రోడ్డు/రోడ్డు, దక్షిణం: 6.1 మీటర్ల వెడల్పు రోడ్డు/ఫ్లాట్ నెం.19-బి, తూర్పు: 7.65 మీటర్ల వెడల్పు రోడ్డు/కారిడార్, పశ్చిమం: పార్కింగ్ స్థలం/ట్యాంక్.

**సెక్యూరిటీలు-2 యొక్క షెడ్యూల్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, లింగోజిగూడ గ్రామం, సాయి నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 54 మరియు 55లలోని 19.92 చ.గ.లు లేదా 16.68 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "జనప్రియ ఫ్లాట్స్"లోని 625.00 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన బ్లాక్ నెం.4 లోని ఇంటి నెం. 10-6-274/124/2 (పిటిఐఎన్ నెం.1031000778)ఎ) గల మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 124-బి యావదాస్తి. ఉత్తరం: 7.3 మీటర్లు వెడల్పు రోడ్డు/రోడ్డు, దక్షిణం: 6.1 మీటర్ల వెడల్పు రోడ్డు/ఫ్లాట్ నెం.19-బి, తూర్పు: 7.65 మీటర్ల వెడల్పు రోడ్డు/కారిడార్, పశ్చిమం: పార్కింగ్ స్థలం/ట్యాంక్.

తేది: 06-03-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్, గుజరాత్, పిన్‌కోడ్- 380009.
బ్రాంచ్ : శ్రీబాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

(అనుబంధం-IV) **స్వాధీనతా ప్రకటన** రూల్ 8(1) చూడండి (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు Unique Id Number 62945204 ద్వారా అనుసంధానమైన రుణ ఖాతా నెం.లు: **9248886** కి సంబంధించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు **1.) కూకట్‌పల్లి టైర్ సర్వీస్,** ఫ్లాట్ నెం.154, జిల్లెలగూడ, కర్మన్‌ఘాట్ క్రాస్ రోడ్, మీర్‌పేట్, హైదరాబాద్-500079, తెలంగాణ మరియు ఇం.నెం. 18-7-297/5, వార్డ్ నం.18, 167.20 చ.మీలు. ఇమ్లిబాన్ అలీ నగర్, యాకూత్‌పురా హైదరాబాద్-500023. **2.) మొహమ్మద్. అబ్దుల్ రహీం,** ఇం.నెం.18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **3) ఎండి. అబ్దుల్ జలీల్,** ఫ్లాట్ నెం.154, జిల్లెల్లగూడ, కర్మన్‌ఘాట్ క్రాస్ రోడ్, మీర్‌పేట్, హైదరాబాద్-500079, తెలంగాణ. **4) మొహమ్మద్ అబ్దుల్ అజీమ్,** ఇం.నెం.18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **5) మొహమ్మద్. కలీమ్,** ఇం.నెం.18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **6) నజియా బేగం,** ఇం.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **7) ముబీన్ సుల్తానా,** ఇం.నెం.18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **8) ఇస్రత్ పర్వీన్,** ఇం.నెం.18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **9) ఫరీద్ బేగం,** ఇం.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్- 500023, తెలంగాణ. **10) నజియా బేగం,** ఇం.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ. **11) ఎండి. అబ్దుల్ జలీల్,** ఇం.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పురా, హైదరాబాద్-500023, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **తేది: 16.12.2024 నాటికి రూ.24,67,231.28 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ముప్పై ఒకటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **2025వ సంవత్సరము, మార్చి 6వ తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **(రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ముప్పై ఒకటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారుల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

**సెక్యూరిటీలు-1 యొక్క షెడ్యూల్:** హైదరాబాద్-టిఎస్, యాకుత్‌పుర, ఇమ్లి బన్, అమన్ నగర్, రంగేలి ఖిడ్కి వద్ద ఉన్న 46.61 చ.మీ.లకు సమానమైన 55.75 చ.గ.లు (223.00 చ.గ.లలోనిది) (7.97 చ.గ.ల విస్తీర్ణము గల కామన్ ప్యాసేజ్‌తో కలుపుకొని) విస్తీర్ణము గల మున్సిపల్ నెం.18-7-297/5 (పిటిఐఎన్ నెం.1071800331) గల ఇల్లు యావదాస్తి. ఉత్తరం: ఇంటి లోని పోర్షన్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: 6-0 వెడల్పు కామన్ ప్యాసేజ్.

**సెక్యూరిటీలు-2 యొక్క షెడ్యూల్:** రంగేలి ఖిడ్కి వద్ద ఉన్న 46.61 చ.మీ.లకు సమానమైన 55.75 చ.గ.లు (223.00 చ.గ.లలోనిది) (7.97 చ.గ.ల విస్తీర్ణము గల కామన్ ప్యాసేజ్‌తో కలుపుకొని) విస్తీర్ణము గల మున్సిపల్ నెం.18-7-297/5 (గ్రౌండ్ + మొదటి అంతస్తు) గల ఇల్లు యావదాస్తి. ఉత్తరం: సబ్ రోడ్, దక్షిణం: ఇంటిలోని పోర్షన్, తూర్పు: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: 6-0 వెడల్పు కామన్ ప్యాసేజ్.

తేది: 06-03-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేయాలి

- పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా చేయాలి
- ప్రత్యేక కార్యాచరణతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మార్చి07(నినాదం న్యూస్):** ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, తాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగ్ వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృథా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు.మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్ల నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్ల భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
NIRMAL
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **09.06.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Elevated Ground Floor, H.NO: 5-11-24,
Shop No.4, Datta Sai Complex,
Nr. Mohan Electronics, Old Bus Stand,
Nirmal, Nirmal District, Telangana State,
Pin – 504106.
Phone No - 9188903420, 8138949633, 08734 244111.
Email id - mgnir3248@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులలో వాటికి పేమెంట్ జరిగి ప్రక్రియ పూర్తయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ల ప్రక్రియ పై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ శాఖల వారీగా ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పెండింగ్ కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ఎన్ని బృందాలను ఏర్పాటు చేశారని, దరఖాస్తుల పరిశీలనలో ఎదురవుతున్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా ఎల్ఆర్ఎస్ పేమెంట్ పై ప్రచారం జరగాలన్నారు. కుడా పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఎంపీవోలు చర్యలు చేపట్టాలని, పేమెంట్ జరిగిన రెండు రోజుల్లో ఎల్ -1 దశ నుండి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లాలో తాగునీటి సరఫరాపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా లోని గ్రామాలు, ఆవాసాల సరఫరాను తాగునీరు అందుతుందా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్, పరకాల మున్సిపల్ తో పాటు గ్రామాలు ఆవాసాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో రానున్న రెండు మూడు నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికలతో నీటి సరఫరా చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ మల్లేశం, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిపిఓ రవీందర్ రడేకర్, డీఎల్పిఓ గంగ భవాని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ఆఫ్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా** వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : డిసెంబర్ 12, 2024తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: ఎస్ కె టెంట్ హౌస్ దాని ప్రొప్రైటర్ : సయ్యద్ ఇస్మాయిల్ అహ్మెద్ & సహ-రుణగ్రహీత : 2) సయ్యద్ ఇస్మాయిల్ అహ్మెద్, 3) ఫర్హానా బేగం** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS019EEL1783684** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 2024 డిసెంబర్ 04 తేదీ నాటికి రూ.44,69,796/- (రూపాయలు నలభై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 05 మార్చి, 2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : 2024 డిసెంబర్ 04 తేదీ నాటికి రూ.44,69,796/- (రూపాయలు నలభై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
**ఎ) స్థిరాస్తులు :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఆఘాపుర వద్ద గల ప్లాట్ నెం.22 మరియు 23 పై మున్సిపల్ నెం.11-2-557/22 /23 గల ఆవరణములో మొత్తం : 744.00 చ.అ.ల విస్తీర్ణం గల భూమిలో 44.83 చ.గ.లు, 37.48 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1347.08 చ.అ.ల విస్తీర్ణం, బిఆర్ ఎన్‌క్లేవ్‌లోని 5వ అంతస్తులో మున్సిపల్ నెం.11-2-557/22 & 23/ 503 (పిటిఐఎన్ నెం.1121100336) గల ఫ్లాట్ నెం.503 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.504 మరియు 7' వెడల్పు ప్యాసెజ్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం మరియు మెట్లు, **పడమర:** ఖాళీప్రదేశం.

స్వాధీనత తేది: 05 మార్చి, 2025 సం/- అధీకృత అధికారి
స్వాధీనత ప్రదేశం: నాంపల్లి, హైదరాబాద్ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25 శాతం రిబేటును సద్వినియోగం చేసుకోవాలి

- ఈ నెల 31 వరకు మాత్రమే గడువు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వెల్లడి




**కరీంనగర్, మర్చి 7(నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 31 లోపు ఆన్లైన్ లో ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం రిబేటు లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ 2020 వెబ్ సైట్ లోకి వెళ్లి పరిశీలించినట్లయితే వారియొక్క దరఖాస్తు కు సంబంధించి ఫీజు వివరాలు తెలుస్తాయని జిల్లాలోని కార్పోరేషన్,సుడా మరియు మున్సిపాలిటీలు అన్నీ కలిపి 44 వేల437 దరఖాస్తులకు ఫీజు నిర్ణయించ బడిందని తెలిపారు. ఫీజు నిర్ణయించబడని 1435 దరఖాస్తులు ప్రోహిబిటెడ్ లో లేనట్లయితే మళ్లీ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే తిరిగి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.పది శాతం ప్లాట్లు అమ్మిన వెంచర్స్ కు కూడా మిగితా ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్లు 9652404978, 7093750333కు ఫోన్ చేయవచ్చన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపివో ఆంజనేయులు,ఫీల్డ్ ఆఫీసర్లు అజయ్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
ప్రధాన కార్యాలయం : నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015.

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
|---|---|
| **LAN: AP/HDB/SRPT/A000000175.** 1. శ్రీ కన్నెబోయిన యశ్వంత్, 2. శ్రీ కన్నెబోయిన వెంకటేశ్వర్లు, 3. శ్రీమతి కన్నెబోయిన కవిత, ఇ.నెం. 2-150, నడిగూడెం, తెలంగాణ-508234 | 29/10/2024 & రూ. 32,39,840/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై మాత్రమే) **స్వాధీనతా తేది: 04/03/2025** |
| ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, నడిగూడెం రెవెన్యూ గ్రామంలో ప్లాన్ ప్రకారం 286 చ.గ.లు = 239.09 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో నూతనముగా ఇ.నెం. 2-180తో నిర్మించిన గృహము మరియు కూల్చివేయబడినది. సరిహద్దులు: ఉత్తరం: కన్నెబోయిన జశ్వంత్ ప్రదేశము, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్డు, తూర్పు: కన్నెబోయిన లింగయ్య గృహము, పడమర: చంద్రకాని కిరణ్ గృహము. | |
| **LAN: AP/HDB/NLGD/A000000188.** 1. శ్రీ మేరెడ్డి నవీన్ రెడ్డి, 2. శ్రీ మేరెడ్డి మోహన్ రెడ్డి 3. శ్రీమతి మేరెడ్డి సుజాత ఇ.నెం: 1-115/1, నల్గొండ, మొల్కపట్నం, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా-508217. | 29/10/2024 & రూ. 8,23,309/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల తొమ్మిది మాత్రమే) **స్వాధీనతా తేది: 04/03/2025** |
| ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, వేములపల్లి రెవెన్యూ మండలం, మొల్కపట్నం గ్రామ కంఠం, మొల్కపట్నం గ్రామపంచాయతీ వద్ద 220 చ.గ.లు లేదా 183.92 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 364 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగి (అసైన్‌మెంట్ నెం. 196)తో గ్రామ పంచాయతీ డోర్ నెం. 2-36తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఓ. రాజు గృహము, దక్షిణం: ఎన్. నారాయణ రెడ్డి గృహము, తూర్పు: యజమానుల ప్రదేశము, పడమర: జి.పి. రోడ్డు. | |
| **LAN: : AP/HDB/SRPT/A000000166.** 1. శ్రీ బర్మావత్ వెంకట రమణ, 2. శ్రీమతి బర్మావత్ శైల, ఇ.నెం.: 16-72/ఎ, బాలాజీ నగర్, కోదాడ, తెలంగాణ - 508206 | 16/11/2024 & రూ. 12,25,044/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఐదు వేల నలభై నాలుగు మాత్రమే) **స్వాధీనతా తేది: 04/03/2025** |
| ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, కోదాడ టౌన్ మరియు మండలం, కోదాడ రెవెన్యూ వద్ద సర్వే నెం. 849లో 190.00 చ.గ.లు = 159.6.00 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్‌లో 240 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఏసిసి ఏరియా కలిగి ప్రస్తుతమున్న రెవెన్యూ ఇ.నెం. 16-71/ఎతో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వాలి గృహము, దక్షిణం: బి. శ్రీను గృహము, తూర్పు: బి. వెంకటేశ్వర్లు గృహము, పడమర: మున్సిపాలిటీ రోడ్డు. | |
| **LAN: AP/HDB/SRPT/A000000161.** 1. శ్రీ కొన్ని లింగయ్య, 2. శ్రీమతి కొన్ని వెంకటమ్మ ఇ.నెం.: 1-40, సింగరెడ్డిపాలెం, సూర్యాపేట, తెలంగాణ - 508213 | 16/11/2024 & రూ. 8,17,329/- (రూపాయలు ఎనిమిది లక్షల పదిహేడు వేల మూడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) **స్వాధీనతా తేది: 04/03/2025** |
| ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ మరియు సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట, సూర్యాపేట జిల్లా, పెన్‌పహాడ్ మండలం, సింగారెడ్డిపాలెం రెవెన్యూ గ్రామం వద్ద 210.00 చ.గ.లు = 175.58 చ.మీ.ల ప్లాట్ ఏరియాలో 243.69 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఆర్‌సిసి మరియు 236.31 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఏసిసితో కలుపుకొని ప్రస్తుతమున్న రెవెన్యూ ఇ.నెం. 1-40 తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొన్ని లింగయ్య ఖాళీ ప్రదేశము మరియ షేక్ ఖుంధేలి గృహము, దక్షిణం: కొన్ని చిన్న రామయ్య ఖాళీ ప్రదేశము, తూర్పు: కొన్ని లింగయ్య మరియు కొన్ని వెంకన్నల భూమి, పడమర: 10' దారి మరియు కొన్ని వెంకన్న గృహము. | |
| **LAN: AP/HDB/SRPT/A000000152.** 1. శ్రీ ఈసం బిక్షం, 2. శ్రీమతి కమల్లా నాగరత్నం, ఇ.నెం.: 19-99, గోవిందపురం, హుజూర్‌నగర్, హుజూర్‌నగర్, తెలంగాణ, ఇండియా - 508204 | 29/10/2024 & రూ. 9,70,630/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై వేల ఆరు వందల ముప్పై మాత్రమే) **స్వాధీనతా తేది: 04/03/2025** |
| ఆస్తి షెడ్యూల్: సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ మండలం మరియు గ్రామం వద్ద ప్లాన్ ప్రకారం 150.00 చ.గ.లు లేదా 126 చ.మీ.ల విస్తీర్ణములో 288 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి మరియు 288 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏసిసిలతో కలిగిన భూమిపై 19-99తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మున్సిపాలిటీ బజార్, దక్షిణం: ఇట్టిమల్ల క్రిష్ణయ్య ప్రదేశము, తూర్పు: ఈసం గద్దయ్య గృహము, పడమర: మున్సిపాలిటీ బజార్. | |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

సం/- అధీకృత అధికారి
ప్రదేశము : హైదరాబాద్, తేది: 08.03.2025 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను..

## గడపగడపకు తీసుకెళ్లాలి

- కష్టపడ్డ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా..
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మార్చి 7 (నినాదం న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, తన గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు పూర్తి స్థాయిలో గెలుపొందేందుకు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడటానికి, ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి మండలంలోని ఎంపీటీసీ పరిధిలోని గ్రామపంచాయతీలకు సమన్వయ కమిటీలను ప్రకటించారు. మొత్తం 11 ఎంపీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలకు సమన్వయ కమిటీ లీడర్ల పేర్లను ఎమ్మెల్యే అనౌన్స్ చేశారు.

## మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

- ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు
- ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 7(నినాదం న్యూస్):** మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు.మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు.సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల సందర్శన కిసాన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజాత, డిసిపిఓ పర్వీన్, పిఓ సనా తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఆసుపత్రులు నడిపితే కఠినచర్యలు

- డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రబాబు



**చేవెళ్ల, మార్చి 07 (నినాదం న్యూస్):** అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులను నడిపితే కఠినచర్యలు తప్పవని డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో గల ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు చేవెళ్ల డివిజన్ లోని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో గల ప్రైవేటు ఆసుపత్రులను డిప్యూటీ డిఎంహెచ్వో తనిఖీ చేశారు. ఆసుపత్రులలోని పలు రికార్డులను, బోర్డులను పరిశీలించారు.ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతి లేని స్కానింగ్‌లు చేయకూడదని హెచ్చరించారు. పిసిపిఎన్ డిటి యాక్ట్ కింద అన్ని ఆసుపత్రుల వారు స్కానింగ్ సెంటర్లు రూల్స్ పాటించాలని అన్నిచోట్ల పిసిపి ఎన్ డిటి బోర్డు తప్పనిసరిగా ఉంచాలని తెలియజేశారు.ఆసుపత్రుల యొక్క నివేదికను తయారుచేసి జిల్లా కార్యాలయానికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. అనూష, డా. శోభారాణి, డా. శ్రీనివాస్, మన్సూర్,సుదర్శన్ రెడ్డి, అనూష పాల్గొన్నారు.

# అలరించిన వీధినాటకం - ఆకట్టుకున్న సన్నివేశాలు

- నేటితో ముగియనున్న రేణుక ఎల్లమ్మ వీధినాటకం
- గత మూడు రాత్రులు అద్భుత సన్నివేశాలు
- వీధినాటకాలకు పునరుజ్జీవం పోస్తున్న నాటకోపాధ్యాయులు
- గంజిపల్లి పెద్దరామయ్య





**కొడంగల్, మార్చి 07 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమళ్ళ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వీధినాటకం గత మూడు రాత్రులు చూడముచ్చటగా కొనసాగింది. ఇంటర్నెట్, కంప్యూటర్ అందుబాటులో లేని కాలంలో గ్రామ గ్రామానికి వీధినాటకాలు, బుర్రకథలు, హరికథలు, యక్షగాలకు పల్లెలు పేరెన్నికగన్న విషయం అందరికీ తెలిసిందే. కాలక్రమంలో కంప్యూటర్, ఇంటర్నెట్, లతోపాటు ఫేస్ బుక్, వాట్సప్, ఇనిస్టాగ్రాం వంటి తదితర అంతర్జాల పరికరాలు అందుబాటులోకి రావడం,సినిమా థియేటర్ల వైపు మోజు చూపడం, పల్లెల్లో జీవనోపాధి లేక పట్టణాలు, నగరాలు వంటి ప్రదేశాలకు పల్లెవాసులు పరుగులు తీయడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో జానపద కళాకారూపాలైన వీధినాటకం, యక్షగానం, బుర్రకథలు, హరికథలు వంటివి అంతరించిపోయాయి. ఇటువంటి సమయంలో కూడా అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్నారు పెల్లెవాసులు అనడంలో ఆశ్చర్య పోనవసరం లేదు....

**పల్లెపల్లెలో వీధినాటకాలు..**

గత పదేళ్లుగా వర్షాలు సకాలంలో కురియడంతో పల్లెల్లో వ్యవసాయం సజావుగా సాగుతోంది. దీంతో ప్రతి రైతు తమకున్న కొద్దిపాటి పొలాలైనా సరే కర్రునాటడంతో లాభసాటి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. దీనికి తోడుగా రైతుబంధు (రైతుభరోసా) పథకం కూడా రైతులకు కలిసి వచ్చిన అవకాశంగా వ్యవసాయ పంటలు పండిస్తూ పల్లెల్లో నిండుగా జనాలు ఉంటున్నారు. ఇలా పల్లెల్లో జనాలు నిండుగా ఉండడంతో వీధినాటకాలకు పునరుజ్జీవం పోయడానికి పల్లెప్రజలు ముందుకు వస్తున్నారు. ఈవిధంగా పల్లెపల్లెలో వీధినాటకం ఆడడం పునఃప్రారంభం అయింది.

ఏర్పుమళ్ళ గ్రామంలో బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమళ్ళ గ్రామంలో ప్రతిఏటా ఏదో ఒక కమ్యూనిటీ వారు వీధినాటకం ఆడడం పరిపాటిగా వస్తుంది. దానికి తోడు అదేగ్రామానికి చెందిన గంజిపల్లి పెద్దరామయ్య, చాకలి చంద్రయ్య,చౌదర్ పల్లి లో చాకలి రాములు, చాకలి వెంకటయ్య, రేగడిమైలారంలో మొండి మైసప్ప, లు నాటకోపాధ్యాయులు గా ప్రసిద్ధి చెందినవారు. నాటకోపాధ్యాయులు స్వగ్రామం లో ఉండడంతో పంతుళ్ళ కొరత లేకుండా పోయింది.దీంతో వీధినాటకాలు మళ్ళీ పునరుజ్జీవం పోసుకుంటున్నాయి. ఏర్పుమళ్ళ గ్రామంలో రేణుక ఎల్లమ్మ వీధినాటకం ఈనెల 2వతేదీన ప్రారంభమై, రోజువిడిచి రోజు వారిగా రాత్రి పూట వీధినాటక ప్రదర్శన కొనసాగుతోంది. పంచరంగుల విద్యుద్దీపాలు, హార్మోనియం, తబల, తాళాలు వంటి సంగీత వాయిద్యాల మధ్య పాత్ర దారులు అద్భుతమైన సన్నివేశాలు ప్రదర్శిస్తూ, చూపరులను ఆకట్టుకున్నారు.నాల్గవ రాత్రి చివరి రాత్రి గా శనివారం రోజు నాటకం ముగుస్తున్నట్లు నాటకోపాధ్యాయులు గంజిపల్లి రాములు పేర్కొన్నారు.

# రిటైర్డ్ న్యాయమూర్తి కిషన్‌రావు మృతి

- నివాళులర్పించిన పలువురు న్యాయవాదులు



**కొడంగల్, మార్చి 07 (నినాదం న్యూస్):** దౌల్తాబాద్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ జడ్జి కిషన్ రావు (72) అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. కిషన్ రావు అంత్యక్రియలకు హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు పలువురు రాజకీయ నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కిషన్ రావ్ మృతి చెందడం సమాజానికి తీరని లోటని ఆయన న్యాయమూర్తిగా ప్రజల పక్షాన నిరుపేదలకు న్యాయం చేశారని పలువురు కొనియాడారు. పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్యేలు సంతాపం ప్రకటించారు.

# జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

- జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి
- డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్) :** జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని , దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో స్కూల్ విద్యార్థినికి కరెంట్ షాక్



**శేరిలింగంపల్లి, మార్చి 07 (నినాదం న్యూస్):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెయిన్బో స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న గౌరి అనే విద్యార్థిని కరెంట్ షాక్ తగిలి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. గత శనివారం స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో స్కూల్ బస్సు చెడిపోయిందని ఇల్లు దగ్గరే కదా నడుచుకొని పొమ్మని చెప్పడంతో చిన్నారి వాళ్ళ ఫ్రెండ్ తో కలిసి షటిల్ ఆడదామని వెళ్లారు. అనంతరం షటిల్ కాక్ చెట్టుపై పడడంతో ఐరన్ రాడ్డు సహాయంతో తీయడానికి ప్రయత్నించడంతో కరెంట్ షాక్ తగిలి గాయాలై హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. స్కూల్ యాజమాన్యం హాస్పిటల్ కి అయ్యే ఖర్చు మేము భరించుకుంటామని చెప్పడంతో తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. అయితే ఆ మరుసటి రోజు నుంచి స్కూల్ యాజమాన్యం హాస్పిటల్‌కు రాకపోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. అయితే స్కూలు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండడంతో ఘటన జరిగిన ప్రదేశం అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. నాలుగైదు రోజుల పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన పేరెంట్స్ ఈరోజు స్కూలు ముందు ఆందోళనకు దిగారు. న్యాయం జరిగే వరకు ఊరుకునేది లేదంటూ స్కూల్‌కు తాళాలు వేశారు. పాపకు హాస్పిటల్‌కు అయ్యే ఖర్చు యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# డీజే పెట్టినందుకు 18,000 ఫైన్

- తీర్పు వెల్లడించిన చేవెళ్ల కోర్ట్ న్యాయమూర్తి

**చేవెళ, మార్చి 07(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలో ఈ నెల 4నా అర్ధ రాత్రి 2గంటలకు అనుమతి లేకుండా డిజే నిర్వహించినందుకు చేవెళ్ల పోలీసులు డీజే ఆపరేటర్, నాయక్,హరిశ్వర్, శివలమీద కేసు నమోదు చేశారు. దింతో శుక్రవారం చేవెళ్ల కోర్ట్ లో హాజరుపర్చగా ముగ్గురుకి కలిపి 18,000 రూపాయల జరిమానా విధించారు. జరిమాన కట్టలేని యెడల 7రోజుల జైలు శిక్ష విధింపబడుతుందని తీర్పు వెల్లడించారు.చేవెళ్ల మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేకుండా డిజే లను పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేసినట్లు చట్ట చర్యలు తీసుకొనబడుతుంది అని తెలిపారు.

### హౌస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన భూమిలో..

# రెవెన్యూ అధికారుల దౌర్జన్యం

- హౌసింగ్ సొసైటీ అధక్షుడు సీత ఆంజనేయులు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి07(నినాదం న్యూస్):** కాప్రా మండలం పరిధి భావనాఋషి కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కి చెందిన భూమిలో రెవెన్యూ అధికారులు దౌర్జన్య చర్యలకు పాలుపడుతున్నారని స్థానిక ఎంఆర్ఓ వ్యవహరిస్తున్న తీరు అభ్యంతర కరమైందిగా ఉందని పద్మశాలి టౌన్ షిప్ అధ్యక్షులు సీత ఆంజనేయులు అన్నారు. సర్వే నెంబర్ 158 లో 2 ఎకరాల 10 గుంటల భూమి సొసైటీది కాగా కొంత కాలంగా రెవెన్యూ అధికారులు ఇది సర్వే నెంబర్ 710 లో ఉందని అది ప్రభుత్వ భూమి అంటూ వేధిస్తున్నారు. దీనిపై తాము కోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా ఆదేశాలు ఉండగా తమ కట్టడాలను కూల్చడం ఏమిటి అని సీత ఆంజనేయులు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. చేనేత కార్మిక కుటుంబాల కోసం 1984 లో సొసైటీ ఏర్పడి పట్టా భూమి కొన్నామన్నారు. లేఅవుట్ చేసి సుమారు 2480 చేనేత కుటుంబాలకు సొసైటీ ద్వారా కేటాయింపులు జరిగాయి. ఇంకా ఎంతో మంది సభ్యులకు ప్లాట్లు చెందవలసి ఉంది అని సీత ఆంజనేయులు పేర్కొన్నారు. కాప్రా రెవెన్యూ అధికారుల తీరుపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుక పోతామని తెలిపారు. న్యాయం కోసం ఎంత దూరమైన పోవడానికి సిద్ధమని చెప్పారు. లి2 ఎకరాల 10 గుంటలు ప్రభుత్వ భూమిలి సర్వే నెంబర్ 710 ప్రభుత్వ భూమి ఇందులో కాలీ స్థలాలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పద్మశాలి టౌన్ షిప్ ఎదురుగా ప్రధాన రహదారి పక్కన 2 ఎకరాల 10 గుంటల భూమి ప్రభుత్వానిదే.. పద్మశాలి టౌన్ షిప్ కు చెందిన వారు ఆక్రమణకు పాలుపడుతుండగా వారికి నోటీసులు ఇచ్చాం.. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటున్నాం. మండల పరిధిలో ప్రభుత్వ భూముల సంరక్షణకు చుట్టూ కంచే వేసి బోర్డులు పెడుతున్నాం.

### మోడల్ స్కూల్ ప్రవేశాలకు..

# దరఖాస్తు చేసుకోవాలి

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి



**చేవెళ్ల, మార్చి 07(నినాదం న్యూస్):** మోడల్ ప్రవేశానికి ఆఖరి 10 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి అన్నారు. విద్యార్థులు మోడల్ స్కూల్ లో ప్రవేశం పొందెందుకు గొప్ప అవకాశం కల్పిస్తుంది. చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్లో 6,7,10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లులను పూర్తి చేసేందుకు నోటిఫికేషన్ ఇది వరకే విడుదల చేసింది. 6,7,10 తరగతులకు అర్హత ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 10 దరఖాస్తులకు ఆఖరి రోజు కనుక ఈ సమయాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని, మోడల్ ప్రిన్సిపాల్ తిరుమల రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

# జనంమెచ్చిన నాయకుడు నిత్యం ప్రజా సేవకుడు



- స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మార్చి 7(నినాదం న్యూస్):** హలో శుభోదయం అంటూ నాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో అలుపెరగని బాటసారిగా తాను ఎమ్మెల్యే అనే భావన లేకుండా ఒక సామాన్యుడిల నేడు పలుగు, పార చేతపట్టి సుమారు నాలుగు గంటలు పాటు విరామం లేకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు. ఆయన ఎవరో కాదు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఉదయం 6 గంటలకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రభుత్వ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, పలు శాఖల అధికారులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని సుమారు నాలుగు గంటల పాటు పలుగు పారా చేతబట్టి సామాన్యుడిలా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి రహదారిని పరిశుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జయలక్ష్మి టాకీస్ నుండి మల్కారం రోడ్డు వరకు సుమారు కిలోమీటర్ వరకు శ్రమదానం చేశారు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఎమ్మెల్యే శ్రమదానంలో పాల్గొని ఎమ్మెల్యే కు తోడుగా నిలిచారు. ఒక ఎమ్మెల్యే అయి నాలుగు గంటలు పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో శ్రమించిన జారె ఆదినారాయణ కు మండల ప్రజలు నీరాజనం పలికారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా సాగుతూ జనాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన వారిని శిక్షించాలి



- అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాలా ప్రకాష్

**హుస్నాబాద్, మార్చి 7 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ కండె సుధాకర్, శుక్ర వారం రోజు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా తాడిత పీడిత ప్రజలు బడుగు బలహీన అనగారిన వర్గాల పేద ప్రజలు బానిసత్వానికి అంటరానితనానికి లోన అవుతుంటే ప్రత్యక్షంగా అనుభవించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా లిఖిత పుర ఒక్కమైన భారత రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచడం ఈ రోజుల్లో కూడా జరగడం అనేది సిగ్గుచేటు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి బాధ్యత వహించాలి,ఒక ప్రత్యేకమైనటువంటి చట్టాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ యొక్క విగ్రహాలకు రక్షణ కల్పించాలని చెప్పి ఈ సందర్భంగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం, ఎందుకని అంటే జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నంగునూరు గ్రామంలో శుక్రవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయడం, బాధాకరైనటువంటి విషయం,ఇది భారతదేశంలో ఉన్నటువంటి యావత్ ప్రజానీకానికి బాధ కల్పించే విషయం కాబట్టి ప్రభుత్వాలు వెంబటే చొరవ తీసుకొని దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లన్న బహుజన్, హుస్నాబాద్ మండలం అధ్యక్షులు బెజంకి బాబు, హుస్నాబాద్ మండలం ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకన్న, భీమదేవరపల్లి మండల నాయకులు ఎర్ర కార్తీక్, బెజ్జంకి వంశీ,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7(నినాదం న్యూస్):** విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, చార్జీలను పెంచడం జరిగిందని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ - ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి

- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మార్చి 07(నినాదం న్యూస్):** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు ఎంతో అండా అని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలకేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి /షాదీ బూరక్ 16 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు అండగా ఉండి ఆడపడుచుల కళ్ళల్లో ఆనందం నింపాయని అన్నారు. చేవెళ్ల మండలంలో అర్హులైన వివిధ గ్రామాల లబ్ధిదారులకు16,01,858 రూపాయలను కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ద్వారా లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, తహసీల్దార్ బి. కృష్ణయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్,పడాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మల్లాపూర్ మార్చి 07 (నినాదం న్యూస్):** మహిళ దినోత్సవం సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల కొత్త దాంరాజ్ పల్లి లో మహిళా ఉపాధ్యాయుల నీయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరుపుల సుధాకర్, కార్యదర్శి వంశీధర్ రెడ్డి, ఉపాధ్యాయునీలు ప్రజ్ఞ, ప్రియాంక లు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల్లారా ఖబర్దార్

- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్



**భీమదేవరపల్లి, మార్చి 7 (నినాదం న్యూస్):** మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచితల వ్యాఖ్యలు చేయడం మానుకోని, కేంద్రంలో అధికారంలో ఉన్న మీరు కరీంనగర్ జిల్లాకు గాని హుస్నాబాద్ నియోజకవర్గం లోకాని ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి అంతేకానీ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచామని తెలంగాణ కోసం పోరాటం చేసిన స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ప్రభాకర్ పై వ్యంగ్యంగా స్థాయికి మించి మాట్లాడడం సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని మొన్న గెలిచిన గెలుపు బీజెపి పార్టీ ది కాదని అది బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందానికి నిదర్శనమని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాష్ట్రానికి ఏం చేశారని రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈ విషయంలో మీకేమైనా సందేహం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నాయని వచ్చే నెలలో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ని తీసుకొస్తున్నట్లు అదేవిధంగా మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తుంటే దీన్ని ఓర్వలేని మీరు మా బీసీ బిడ్డ రాష్ట్ర రవాణా శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేకుంటే మీకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలయ్య మాజీ మండల అధ్యక్షులు ఊసకల ప్రకాష్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జెల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ మాజీ ఎంపీటీసీలు ఘనవేని కొమురయ్య, బొల్లంపల్లి రమేష్, చిట్కూరి రామచంద్రం సీనియర్ నాయకులు ఎదులాపురం తిరుపతి, గొల్లపల్లి రవీందర్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు భాష, ఎన్ఎస్ఈ నాయకుడు తాళ్ల అరవింద్ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ భాష , గాడి పల్లి హరీష్ పాల్గొన్నారు.

# విశ్రాంత సింగరేణియన్ స్ఫూర్తిదాయకమైన నిర్ణయం

- మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం
- అభినందించిన సదాశయ ఫౌండేషన్



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 07, నినాదం న్యూస్ :** సింగరేణి ఆర్జీ2 వర్క్ షాప్ లో ఫోర్ మెన్ గా పనిచేసి రిటైర్ అయిన మొగుళ్ళ ఈశ్వర్ రెడ్డి శుక్రవారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తన మరణానంతరం నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని మొగుళ్ళ ఈశ్వర్ రెడ్డి అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంధ్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి కి తన అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిటైర్డ్అయి హైదరాబాదులో స్థిరపడిన ఈశ్వరరెడ్డి సాన రామకృష్ణారెడ్డి ని స్ఫూర్తి గా తీసుకొని నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం తనకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు సీఐ రవీందర్



**చెన్నూర్, మార్చ్ 7 (నినాదం న్యూస్):** చెన్నూరు మండలంలోని ఆస్నాద్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు...సరైన ధ్రువపత్రాలు లేని, లైసెన్స్, ఇన్సూరెన్స్, నెంబర్ ప్లేట్ లేని సుమారు 50 ద్విచక్ర వాహనాలను, సుమారు 2 లీటర్ల గుడుంబా ను సీజ్ చేశారు..సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యల పై, గ్రూప్ తగాదాలపై సీఐ రవీందర్ ప్రజలను అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా మరియు గుడుంబా తయారీ, ఇసుక అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు..ఇకపై తరచూ ప్రతి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీఐ రవీందర్ లిపారు..

## తాగునీరు వెంటనే అందించాలి

### -సిపిఎం నాయకుల డిమాండ్



**మంథని టౌన్ మార్చి 07 (నినాదం న్యూస్)** మంథని పట్టణ ప్రజలకు త్రాగునీరు వెంటనే అందించాలని శుక్రవారం సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో గత మూడు రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో ప్రజలు తీవ్రమైనఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . ముఖ్యంగా శ్రీపాద కాలనీ,గంగాపురి,శ్రీ రామ్ నగర్ లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ అధికారులు వాల్స్ కు మట్టి పోయడం వల్ల నీరుసరఫరా కాక ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహించిన మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడడం బాధాకరమని, ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి మంథని పట్టణ ప్రజలకు వెంటనే త్రాగునీరు అందించడంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాడుతుందని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,నాయకులు బావు.రవిలు ఉన్నారు.

## 8వ కాలనీ టిటు క్వాటర్‌లో చోరీ

### -పనిచేయని ప్రధాన కూడళ్లలోని నిఘా యంత్రాలు



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 07, నినాదం న్యూస్.** గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీలో టీ టూ క్వాటర్ లో బుధవారం రాత్రి దొంగలు పడ్డారు, కాలనీలోని టీటూ 395 క్వార్టర్ లో నివాసం ఉంటున్న ఓసిపి త్రీ సింగరేణి కార్మికుడు కొంపల్లి మహేందర్ రెడ్డి బుధవారం ఉదయం తన బంధువుల వివాహానికి వెళ్లి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా డోర్ తీసి బట్టలు ఎక్కడికక్కడ పడి వేసి ఉండడంతో దొంగలు పడ్డారని అనుమానం వచ్చి ఇంటి యజమాని మధుకర్ రెడ్డి గోదావరిఖని టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీఐ ప్రసాదరావు ఎస్సై సురేష్ ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం పిలిపించి వేలిముద్ర నామానాలు తీసుకున్నారు. చోరీలో దొంగలు నాలుగు తులాల బంగారం నాలుగు తులాల వెండి 25 వేల రూపాయలను దొంగిలించినట్లుగా ఇంటి యజమాని మధుకర్ రెడ్డి తెలిపారు. వారి ఇంటి వద్ద ఉన్న కెమెరాలు చూడగా బుధవారం రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో ముగ్గురు దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి దొంగతనం చేసుకొని బయటికి రావడం సీసీ కెమెరాలు కనబడుతుంది.దాంతో రంగంలోకి దిగిన టూ టౌన్ పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.కాగా 8వ కాలనీ లో తరుచూ దొంగతనాలు జరుగుతున్నాయని, కూడళ్లలో నిఘా కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు దర్యాప్తు చేసి దొంగలను పట్టుకోవాలని కాలనీ ప్రజలు కోరారు.

## ఇటుక బట్టీలను తొలగించాలంటూ రాస్తారోకో



**చింతపల్లి, మార్చి 7 (నినాదం న్యూస్)** ప్రజల ప్రాణాలకు అపాయకరంగా మారిన ఇటుక బట్టీలను జనావాసాల ప్రాంతం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నసర్లపల్లి గ్రామ పరిధిలో నాగార్జునసాగర్ – హైదరాబాద్ రాష్ట్ర రహదారిపై శుక్రవారం ఆ గ్రామ ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. దీంతో సుమారు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురయ్యారు. జనావాసాల ప్రాంతం సమీపంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను తొలగించే వరకు తమ ఆందోళన విరమించబోమని గ్రామస్తులు పట్టుబట్టారు. గ్రామ నలుమూలల బట్టీలు ఏర్పాటు చేయడం కారణంగా శ్వాసకోశ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటుక బట్టీలను జనావాసాల ప్రాంత సమీపం నుంచి తొలగించాలని గతంలో ఎన్నో మార్లు మండల, జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం కలగలేదని గ్రామస్తులు వాపోయారు. దాంతో తాము రాస్తా రోకో చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. తమకు సరైన హామీ ఇచ్చేవరకు రాస్తారోకో విరమించబోమని గ్రామస్తులు స్పష్టం చేయడంతో, నాంపల్లి ఎస్సై శోభన్ బాబు, స్థానిక తహసిల్దార్ రమాకాంత్ శర్మలు గ్రామస్తులను సముదాయించారు. జిల్లా ఉన్నతాధికారులతో చర్చలు జరుపుదామని హామీ ఇచ్చిన మేరకు గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ రాసారోకో కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుంద్రెడ్డి సుమతి రెడ్డి,వెంకటయ్య, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లకు మహర్దశ

- -మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.4,66,94,238 కోట్లలను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- -ప్రొసీడింగ్స్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్)** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన 909 డబుల్ బెడ్రూం ఇండ్లకు గాను రూ.4,66,94,283కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఖిల్లా ఘణపురం మండలంలోని గార్లబండ తండాకు చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు, కర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు,కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు,మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు,ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకు,సల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు, తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు,పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకు,పెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు,పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకు,వనపర్తి పీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకు,వనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకు,వనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకు నిధులు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# నారీ.. జయహో

**మహిళా దినోత్సవం ప్రత్యేక కథనం**

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7 (నినాదం న్యూస్):** ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల్లో చైతన్యం పెరిగింది. ప్రతి రంగంలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. పేద మధ్యతరగతికి కుటుంబానికి చెందిన మహిళలు స్వశక్తితో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన ధరలతో ఇంట్లో ఒకరు కష్టపడితే పూట గడవడం కష్టం భావించిన మహిళలు చిన్న తరహా, పెద్ద వ్యాపారాలు చేస్తే కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. ధైర్యంగా అడుగు ముందుకు వేసి శ్రమిస్తే ఆర్థికంగా నిలదొక్కుకోవడం కష్టమేమి కాదని నిరూపిస్తున్నారు మహిళలు. నిరంతరం శ్రమించడం ద్వారా వ్యాపారాల్లో ముందుకు వెళ్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో ఎదురవుతున్న సవాళ్లు, కష్టాలు, కన్నీళ్లు అన్నింటిని అధికమించడంతో తనకు తానే మే టిగా నిలుస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలపై ప్రత్యేక కథనం.

## నెలకు రూ. 30 వేలు రాబడి...



శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన దొమ్మెటి రజిత ఉన్నత చదువులు (ఎంఎస్ సీ, ఎంఏ) చదివింది. భర్త శ్రీనివాస్ సాయిరాం మగ్గం వర్క్ షాపు పెట్టుకోవడానికి ప్రోత్సహించాడు. తనని 8 సంవత్సరాల క్రితం మహిళ సంఘాల గ్రూపులో సభ్యురాలిగా చేర్పించాడు. వెంటనే బ్యాంకు రుణం రూ.4 లక్షలు ఇవ్వడంతో షాపును ప్రారంభించడం జరిగింది. మొదట షాపులో ఇద్దరు వర్కర్లతో మొదలు పెట్టారు. ప్రస్తుతం దిన దిన అభివృద్ధి చెందుతూ 6 గురికి ఉపాధి కల్పిస్తుంది. ప్రతి నెల సుమారుగా రూ.30 వేలు సంపాదించి మహిళలకు ఆదర్శంగా నిలుస్తుంది. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వ్యాపార నిమిత్తం రుణాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లిసింగరేణిలో ఉచిత శిక్షణ పొంది.

-దొమ్మేటి రజిత, శ్రీరాంపూర్

## సింగరేణిలో ఉచిత శిక్షణ పొంది



నస్పూర్ లోని సింగరేణి రిటైర్మెంట్ కాలనీకి చెందిన నాంపల్లి లత సింగరేణిలో టైలరింగ్, ప్యాషన్ డిజైనర్ 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ తీసుకుంది. అనంతరం 'భర్త తిరుపతి ప్రోత్సాహంతో లత టైలరింగ్, ప్యాషన్ డిజైనర్ పాపు ఏర్పాటు చేశారు. మొదట షాపులో ఇద్దరు వర్కర్లతో మొదలు పెట్టారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతూ 10 గురికి ఉపాధి కల్పిస్తుంది. ప్రతి నెల సుమారుగా రూ. 20 వేలు సంపాదించి ఆర్థిక స్వాలంబన దిశగా పయనిస్తున్నారు.

-నాంపల్లి లత, నస్పూర్

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కర్మికుల ఒక్కరోజు ధర్నా

- -రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నాలో పాల్గొన్న అనంతగిరి మండల కార్మికులు
- -సమస్యలతో కూడిన వినతిపత్రం ఎంపీడీవో సుష్మాకు అందజేత



**కోదాడ/అనంతగిరి, మార్చి 7(నినాదం న్యూస్):** రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని కోరుతూ... తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం ఒకరోజు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ఎంపీడీవో సుష్మాకు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ...అనంతగిరి మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందిస్తున్న పంచాయితీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రకటన చేయడంతో పంచాయితీ కార్మికుల కుటుంబాలలో ఈ ప్రకటన ఆనందోత్సాహాన్ని నింపింది. కాని ప్రభుత్వం 2025 జనవరి 1 నుండి కార్మికుల వేతనాలను చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించలేదు. 2 నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు నిరాశకు గురౌతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయితీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించేందుకు ఒత్తిడి తీసుకురావాలని, ఎస్ టి ఓ లలో నిలిచిపోయిన వేతనాల బిల్లులను రిలీజ్ చేయించాలని, ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒక్కపూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా తమరి ద్వారా ప్రభుత్వానికి, అధికారులకు%శ్రీ% తెలియజేయాలని ఎంపీడీవోను వినతిపత్రంలో కోరారు.. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షులు దేగ హనుమంతు, డివిజన్ నాయకులు గుండు సురేష్, కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు



**వెంకటాపురం(నూగూరు), మార్చి 07,నినాదం న్యూస్ :** మండలంలో వివిధ రకాల బహుళ జాతి విదేశీ కంపెనీల బాండ్ మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన మొక్కజొన్న రైతులందరికీ ఎకరానికి లక్ష ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సిపిఎం బృందం కొత్త గుంపు, తిప్పాపురం, కలిపాక, పెంకవాగు, ఆలుబాక, గ్రామాలలో పర్యటించి మొక్కజొన్న రైతులను కలిసి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్యానం వాసు మాట్లాడుతూ మండలంలో సింజెంటా, హైటెక్, మాన్సెంట, సిపి వంటి విత్తన కంపెనీలు మండలంలో వేలాది ఎకరాలను మొక్కజొన్న సాగు చేయించాయని పేరుకు మాత్రమే బాండ్ ( ఒప్పంద వ్యవసాయం) రైతులకు కంపెనీకి మధ్య ఎటువంటి ఒప్పందాలు ఉండవని కేవలం డీలర్లుతో కంపెనీలు ఒప్పందాలు చేసుకొని, రైతులకు ఒప్పందాలు లేకుండా డీలర్లు వ్యవసాయం రైతులతో చేయిస్తున్నారని విమర్శించారు. రైతులకు కంపెనీ నుండి వచ్చే సదుపాయాలను, ఉచితలను, రాయితీలను కూడా రైతులకు అందజేయడం లేదని ఆరోపించారు ఒప్పంద వ్యవసాయంలో రైతులకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలియని పరిస్థితిలో రైతాంగాన్ని డీలర్లు ఉంచుతున్నారని ఆరోపించారు. కంపెనీ ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగానికి చెప్పకుండా డీలర్లు తమ ఇష్టా ప్రకారంగా పంట రేటు నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. నేరుగా కంపెనీ సిబ్బందితో రైతులకు మధ్య ఒప్పందం జరిగేలాగా ప్రభుత్వ ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇర్పా శీను, సోలం రంగయ్య, హర్షిక కృష్ణ , మడకం చంద్రావు, సోడి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళల సమావేశాన్ని విజయవంతం చేయండి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణుల ప్రత్యేక సమావేశాన్ని విజయవంతం చేయాలని ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఈ నెల 09న జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభి.వృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్య అథితులుగా హాజరవు తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని మండలాల నాయ కులు, నాయ కురాల్లు, మహిళాలు పాల్గొని జయప్రదంచేయాలన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా కొండ్లె కృష్ణయ్య



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 07( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పత్రికా విలేఖరి, ఆర్యవైశ్య ఆణిముత్యం కొండ్ల కృష్ణయ్య ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరినీ కలుపుకుపోతూ నిరాడంబరంగా నిజాయితీగా బాధ్యతగా పనిచేసే వారికే పదవులు ఇవ్వడం జరిగిందని అందులో కృష్ణయ్య ఒకరు అని అభివర్ణించారు. కొండ్ల కృష్ణయ్య సేవలు ఆర్యవైశ్య మహాసభకు ఎంతో అవసరమని ఆయన బాధ్యతగా పనిచేసి ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయిన కృష్ణయ్య మాట్లాడుతూ తన శక్తి మేరకు పనిచేసే ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి విశేష కృషి చేస్తానన్నారు. తనను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన ఆర్యవైశ్య ప్రముఖుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కొండ్లె కృష్ణయ్య నియమకం పట్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపార వర్గాలు రాజకీయ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు


## రేవల్లి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు

- -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి
- -ప్రొసిడింగ్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతి నిధి, మార్చి 7 (నినాదం న్యూస్)** రేవల్లి మండల తాహసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణా నికి ప్రభుత్వం రూ.32 లక్షల ను మంజూరు చేసిందని వన పర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. తన అభ్యర్థన మేరకు స్పందించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ ను జారీ చేశారు. అడిగిన వెంటనే తాహసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్ ) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన 2012 సంవత్సరంలో ములుగు ఏఎస్పీ గా, వరంగల్ రూరల్ ఓఎస్డిగా పని చేశారు. ఇక్కడి నుండి బదిలీ అనంతరం ఎల్బి నగర్ డిసిపీగాను, జగిత్యాల ఎస్పీ గా పనిచేశారు. ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐపిఎస్ బదిలీలలో ఆయనను వరంగల్ సిపిగా నియమించారు. కాగా ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయ్యారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం

**- లక్షల్లో డబ్బు, బంగారం స్వాహా చేసిన నిందితుడి అరెస్టు**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్ ) :** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, అలాగే నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బుతో పాటు బంగారు అభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల గ్రాముల బంగారు అభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లను, ఐడీఎఫ్‌సీ డెబిట్ కార్డుని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా, వీరపునాయునిపల్లి మండలం, ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి అలియాస్ కిషోర్ రెడ్డి కొద్ది కాలం ప్రైవెయిట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకోని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన ఘటనలో నిందితుడుపై ఆంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జ్కెలు జీవితం గడిపిన అనంతరం నిందితుడు తన మకాంను హన్మకొండకు మార్చుకున్నాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రైవెయిట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయురాలి పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్.ఐ.టిలో పరిచయస్తులు వున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయురాలిని నమ్మించి ఆమెవద్ద ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఆమె కొడుకు ఎన్.ఐ.టిలో సీటు ఇప్పిస్తానని 60గ్రాముల బంగారు అభరణాలు తీసుకుని అక్కడి నుంచి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసం దోచుకున్న సోమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గృహోపకరకరణాలు, బంగారు అభరణాలు చేయించుకున్నాడు. ఈ రోజు తాను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుండి సామాను తరలిస్తుండుగా పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాల యాజమానులను ఉద్దేశించి కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల యొక్క పూర్తి వివరాలు, వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారి పై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతనే స్కూల్లో జాయిన్ చేసుకోగలరని ఏసీపీ విజ్ఞప్తి చేసారు.

## ఉమా బిన్ని రైస్‌మిల్ సీజ్...

**- రూ.2.16కోట్ల ధాన్యం పక్కదారి**

**- మిల్‌యజమానిపై క్రిమినల్ కేసు నమోదు**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్‌ను అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం రైస్‌మిల్లునుతనిఖీ చేసిన అధికారులు సుమారు రూ. 2.16కోట్ల ధాన్యం పక్కదారి పట్టినట్లు గుర్తించి మిల్లునుసీజ్ చేయడంతో పాటు యజమాని భుక్య ఉమాదేవిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 2023 24 ఖరీఫ్, రబీ కాలానికి సంబంధించిన సుమారు 604. 628 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి రైస్ మిల్లు అందించాలి. కానీ ఇప్పటి వరకు బియ్యం అందించకపోవడంతో జిల్లా పౌరసరఫరాధికారి బి. రాంపతి, డిప్యూటీ తహసిల్దార్ నితీష్, రామ్ చందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా రైస్ రైస్ మిల్లర్ సంఘం ప్రతినిధులతో సంయుక్తంగా ఉమా బిన్ని రైస్ మిల్లునుతనిఖీ చేశారు. ఈ క్రమంలో రికార్డులు పరిశీలించి స్టాక్ నిల్వలు పరిశీలించగా సుమారు రూ. 2,16,98,407/- విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు యాజమాన్యం పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. ఈమేరకు సదరు మిల్లును పంచుల సమక్షంలో సీజ్ చేసి మిల్లు యజమాని భుక్య ఉమాదేవిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...

**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సమాజంలోని ప్రతి మహిళ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ సూచించారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మార్చి 8న మహిళల సాధికారత సమానత్వం హక్కుల గురించి ప్రతి ఒక్కరం మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాల్సిన రోజు కావడం విశేషమన్నారు. మన జీవితంలో సంవత్సరం పొడుగునా పండగలు పర్వదినాలు వస్తుంటాయి కానీ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. శతాబ్దాలుగా సామాజిక వెనుకబాటుతనం కారణంగా మహిళలు ఈనాటి వరకు వివక్షత ఎదుర్కొంటున్నారని, అలాంటి మహిళలను దుర్భర పరిస్థితుల నుంచి బయటకు తెచ్చేందుకు మహిళల సాధికారిత దిశగా మనందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఇదే కావడం విశేషమన్నారు, మహిళల కోసం అనేక చట్టాలున్నాయని వివరిస్తూ ఉచిత న్యాయం ఎలా పొందాలో ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఏజిపి బాలుగు చంద్రయ్య, కరస్పాడెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లోనూ అతివలదే పోటీ.. వారికి ఎవరు రారు సాటి

**డివి శ్రీనివాసరావు, ఎస్పీ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 07(నినాదం న్యూస్) :** అన్ని రంగాల్లో అతివలదే పోటీ, వారికి ఎవరూ రారు సాటి అని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మొదటగా ఎస్పి మహిళ పోలీస్ అధికారులు సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు.అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అన్నారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలో తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతిఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేయించారు.కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆసిఫాబాద్ సిఐ రవీందర్,ఎంటీఓ ఆర్ఐ అంజన్న, ఎస్.ఐలు తేజస్విని, సౌమ్య, తిరుమల, శిరీష, భరోసా కేంద్రం, షీటీం, ఐటీకోర్, డిసిఆర్‌బి, సఖి సెంటర్‌ల సిబ్బంది, మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





**చెన్నూర్, మార్చ్ 7 ( నినాదం న్యూస్ ):** అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో చెన్నూరు అభివృద్ధిపై రివ్యూ మీటింగ్ నిర్వహిం చారు. కలెక్టర్ కుమార్ దీపక్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా అభివృద్ధి పనులు, ఫండ్స్ కేటాయింపు. పనుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ అధికారులతో పట్టణాలు, గ్రామాల్లో నిటి ఎద్దడి కలగకుండా బోర్లు మిషన్ భగీరథ తాగే నీరు ప్రజలకూ అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ అధిరులకు ఎండాకాలం కరెంట్ కోతలు లేకుండ పంటపొలాలకు, నివాసాలకు గ పట్టణాలలో గ్రామాల లో ప్రజలకూ విద్యుత్ కోతలు లేకుండ చూడాలనీ అధికారులకు ఆదేశించారు రాబోయే ముడు నేలలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పల్లలో మారుమూల గ్రామలకు వర్షాకాలం లో రవాణా సౌకర్యం మెర్గుపడేలా టెండర్ అయిన రోడ్ పనులను తొరగా పూర్తి చేసి ప్రజలకూ మెరుగైన రోడ్ లా సౌకర్యం మారుమూల ప్రాంతాల ప్రజల ఇక్కట్లను తొలగించాలని ఆర్ అండ్ బి పంచయతి రాజ్ అధికారులకు ఆదేశించారు. పనులలో జాప్యంచేసిన నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం ఇందారం బస్టాండ్ లో రాజీవ్ రహదారిపై ఏహెచ్ కేఆర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ ను ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ తో వాహనదారులకు ప్రయోజకరంగా ఉంటుందని వివేక్ తెలిపారు. ఇందారం ఓసీపీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి పవర్ ప్లాంట్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ఏహెచ్ కేఆర్ సంస్థ చొరవ చూపాలి' అని కోరారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 07(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో సహా వివిధ మండల కేంద్రాల్లో కళాశాలలో శుక్రవారం మహిళ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.అనంతరం కళాశాలవిద్యార్థులు ప్రదర్శించినసాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మి నరసింహం, అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్, అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, వి.దేవేందర్, బి.వెంకటేశం, మహేశ్, డా.టేమాజి,సంతోష్ పాల్గొన్నారు.

# సరిలేరు... మీకెవ్వరు

**సింగరేణిలో మహిళా అధికారులు**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7(నినాదం న్యూస్):** సింగరేణి సంస్థకు దాదాపు 135 ఏళ్ల చరిత్ర ఉంది. సంస్థలో ఇప్పటివరకు మగవారి ప్రాధాన్యత ఉంది. కానీ తాజాగా పలు విభాగాలకు అధిపతులుగా మహిళలు వచ్చారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సింగరేణిలో మహిళలకు ఉపాధి అవకాశాలు ఎక్కువ అయ్యాయి. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ సింగరేణిలో మహిళల సంఖ్యను మరింత పెంచింది. సింగరేణిలో గతంలో మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ప్రస్తుత తరుణంలో పురుషులకు తామేమి తక్కువ కాదంటూ ముందుకు సాగుతున్నారు. దీంతో సింగరేణి యాజమాన్యం సైతం మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యం కల్పించడంతో ప్రస్తుతం సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో నారి శక్తి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. సంస్థ సిఎండి బలరాం మహిళా ఉద్యోగులకు మౌలిక కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గనులు మహిళలు పనిచేయడానికి యాజమాన్యం 16 రకాల వృత్తులను గుర్తించారు. మగ వారితో సమానంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

నేటి కాలంలో మహిళలు అవకాశాలను అందుపుచ్చుకొని ముందుకు దూసుకెళ్తున్నారు. సింగరేణి సంస్థలో నవ శకం మొదలైంది. సింగరేణి ప్రస్థానంలో మహిళలు తమదైన పాత్ర పోషిస్తున్నారు.



## శ్రీవిద్య చదువుకు కేటీఆర్ అండ.. రెండేళ్ల ఫీజు చెల్లింపు

**హైదరాబాద్,మార్చి7(నినాదం న్యూస్):** సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్‌ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడిరచారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. ఇంతేకాదు శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీ విద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనే శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

## లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అన్నదానం



**వరంగల్ మార్చి7 (నినాదం న్యూస్ ) :** వరంగల్ లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులకు డబ్బేట మౌనిక పుట్టిన రోజు సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యర్యంలో అన్నదానం నిర్వహించారు. వరంగల్ జిల్లా చెందిన " డబ్బేట మౌనిక " పుట్టిన రోజు సందర్భంగా డబ్బేట మౌనిక – జితేందర్ దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాలలో ఉన్న చిన్నారులకు యువ నేతాజీ ఫౌండేషన్ 388వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబ్బేట జితేందర్ – మౌనిక, జొన్నల వనిత, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన స్కాడ్స్



**మల్హర్ మార్చి 07 (నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్ స్కాడ్,ఫ్లయింగ్ స్కాడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లపై,పరీక్షలు ప్రశాంతంగా జరగడంపై సంతోషం వ్యక్తం చేసి సెంటర్ ఇంచార్జిని అభినందించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం ఇంచార్జి, డిఈసి మెంబర్ విజయదేవి మాట్లాడారు పరీక్ష కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించారని, పరీక్ష ప్రదేశంలో ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా కొయ్యూర్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. మూడవరోజు 129 మంది విద్యార్థులకు 114 మంది హాజరై 14 మంది విద్యార్థులు గైహాజరైయ్యారని తెలిపారు.

## కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

**-మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్**



**మహాముత్తారం మార్చి7 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టున్న కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని మండల సామాజిక కార్యకర్త గంధం రాజేష్ ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇదివరకే మండల ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసినప్పటికీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ చెట్లను తొలగించాలని ఇదివరకే ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కోనో కార్పస్ చెట్ల వలన అనారోగ్య సమస్యలు జ్వరం, జలుబు, దగ్గు, తుమ్ములు ముఖ్యంగా శ్వాస కోశ వ్యాధులు వచ్చి రోగాల పాలవుతారని పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి నివేదిక అందించారన్నారు. అనంతరం ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ చెట్లను తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. మొన్నటికి మొన్న భూపాలపల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించి ఇతర మొక్కలు నాటడం జరిగిందని పక్కనే ఉన్న మన మహాముత్తారం మండలంలో ఎందుకు తొలగిస్తే లేరో, ఎందుకు వాటిని పెంచుతున్నారో అర్థమవుతలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కార్యాలయాల చుట్టూ ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో ఇతర మొక్కలను నాటాలని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల అదుపులో గుప్త నిధుల ముఠా...?

**- కేసు నమోదు చేసినట్లు పోలీసుల వెల్లడి**



**మహాదేవ్‌పూర్, మార్చి 07 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ పోలీసులకు గుప్త నిధుల ముఠా చిక్కింది. మహదే వపూర్ మండలం ఎనకపల్లి గ్రామశివారులో కొంతమంది అనుమానితులు కొన్ని పరికరా లతో గుప్త నిధుల కోసం తవ్వ టకే ప్రయత్నిస్తున్నారని మహదేవ పూర్ పోలీసులకు గ్రామస్తుల ద్వారా సమాచారం అందగా వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఆదిలాబాద్ టౌన్‌కు చెందిన ఇంజాపూర్ వెంకటరమణ, ప్రసాద్, జనగాం జిల్లా, చిల్పూర్ మండలం శ్రీపతిపల్లికి చెందిన పల్లపు నరసింహ, భువనగిరి జిల్లా చౌదర్పల్లికు చెందిన షేక్ షరీఫ్ ఉద్దీన్, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి,మండలంకు చెందిన ఎండీ రియాజ్, వేములవాడకు చెందిన పిల్లి అశోక్ కుమార్ అనే వ్యక్తులు డిజిటల్ మెటల్ డిటెక్టర్ పరికరాలు, తవ్వటకు ఉపయోగించే పరికరాలు, 20 నిమ్మకాయలు, పసుపు రంగు నీళ్లు వారి వద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఎన్కపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య అనే వ్యక్తి అక్కడ గుప్త నిధుల గురించి తెలుపగా ఐదుగురు వ్యక్తులు గుప్త నిధులు తవ్వకాల్ని ప్రారంభించారని పోలీసులు తెలిపారు. అయితే గుప్త నిధుల సమాచారం ముఠా సభ్యులకు ఇచ్చిన సమ్మయ్య పరారీలో ఉన్నాడని తెలిపారు.ఈ మేరకు ఐదుగురు వ్యక్తుల నుంచి సామగ్రిని, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవ్‌పూర్ పోలీసులు తెలిపారు.

## ముగిసిన పిఎం విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు

**జమ్మికుంట మార్చి 7 (నినాదం న్యూస్) :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిసాయి. జమ్మికుంట పట్టణంలో సిరి టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పైన నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో అన్ని కులాల వారికి 18 రకాల చేతివృత్తుల శిక్షణ తరగతులు గత మార్చి 2024 నుండి ఇప్పటివరకు రెండు వేల బ్యాచ్ లకు పైగా శిక్షణా తరగతులు ఇచ్చి వారికి కేంద్ర ప్రభుత్వము ఇచ్చే ప్రోత్సాహకాలను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ బోనగిరి శ్రీధర్ రాచపల్లి ప్రణీత ఆధ్వర్యంలో లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చారు. ట్రైనర్ వీరితో పాటు 39 మంది ట్రైనర్లు గా వ్యవహరిస్తున్నారు. ఇకపై ఉత్సాహవంతులైన ఔత్సాహకులు పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో వారు తెలిపారు. శిక్షణ పొందిన వారికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని సొంత కాళ్లపై వ్యాపారం చేసుకోవాలని అనుకునే చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వారికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని వారు తెలిపారు.



## ఘనంగా ఎంఈఓ ఆధ్వర్యంలో మహిళా టీచర్లకు సన్మానం

**-మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**-మండల విద్యాధికారి మంతెన హేమలత**

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్) :**
మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని జమ్మికుంట పట్టణం లోని మండల విద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా జమ్మికుంట మండలం విద్యా ధికారిని హేమలత ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జై పద్మ, ఏసు మని, ఆర్ సరిత, బాలమణి, వనమాల, త్రివేణి లను మండల విద్యాధికారి హేమలత షాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడం ఆనందకరమైనటువంటి విషయమని, నేడు ప్రస్తుత సమాజంలో ప్రతిరంగంలో మహిళలు ముందు ఉంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలందరికీ ఆమె ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు.



## కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసిన సినిమాటోగ్రాఫర్ మధుసూదన్

**కరీంనగర్, మర్చి 7(నినాదం న్యూస్ ):**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్రం మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ జిల్లాకు చెందిన సినిమాటో గ్రాఫర్ మధుసూదన కోట మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోట మధుసూదన్ ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శాలువా తో సత్కరించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పూడూరు గ్రామానికి చెందిన కోట మధుసూదన్ సినిమా టో గ్రాఫర్ గా రాణించడం అభినందనీయమని , తన ఫోటోగ్రఫీతో సమాజానికి, దేశానికి ఉపయోగపడే సినిమాలు తీయాలని మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం సినిమా టోగ్రాఫర్ మధుసూదన్ మాట్లాడుతూ సినిమాకు సినిమాటోగ్రఫీ ప్రాణం లాంటిదని , డైరెక్టర్ ఆలోచనలకు , విజన్ కు అనుగుణంగా కెమెరా పనితనం తోడైనప్పుడే సినిమాలోని ప్రతి ఫ్రేమ్ ప్రేక్షకులను ఆకట్టుకునీ, అందరి మెప్పు పొందుతుందన్నారు. అసిస్టెంట్ కెమెరామెన్ గా పనిచేసిన తాను , మొదట్లో కొన్ని కమర్షియల్ యాడ్స్ కు సినీ ఫోటోగ్రాఫర్ గా పనిచేయడం జరిగిందన్నారు. మొదటగా సమీరం అనే సినిమాతో సినిమాటో గ్రాఫర్ గా అవకాశం వచ్చిందని , ఆ తర్వాత ఆదిత్య ఓం నటించిన బంధి సినిమా కు సినిమా టో గ్రాఫర్ గా పనిచేసినట్లు తెలిపారు. ఈ సినిమాలో కెమెరా పనితనం కనబడుతుందన్నారు. సినిమా నిర్మాతలు , దర్శకులు తమలాంటి కెమెరామెన్ లను, సినిమా టోగ్రాఫర్లను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## బేతిగల్‌లో ముగిసిన బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):**
వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి మహలక్ష్మి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగ రంగ వైభవంగా ముగిశాయి. మండలంలోని బేతిగల్ లో నాలుగు రోజులుగా జరుగు తున్న భూలక్ష్మి మహలక్ష్మి బొడ్రాయి పోచమ్మ ప్రతిష్టాన పండగ గురువారం ముగ్గిసింది.
ఉదయం నాలుగు గంటల సమయం లోనే అర్చకులు నరసింహచర్యులు ఆధ్వర్యంలో విగ్రహాలు ప్రతిష్టాపన చేశారు.. అంతరం భూలక్ష్మి మహలక్ష్మి బొడ్రాయి పూజ చేశారు...మహిళలు మంగళహారతిలతో వచ్చి యాగశాలా వద్ద మొక్కులు చెల్లించుకొని బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టారు.మధ్యాహ్నం 12 గంటలకు బేతిగల్ ఊరు వడ వాడల్లొ నుంచి బోనాలతో పంబాల డప్పు సాప్పులతో అట పాటలలో తరలి వెళ్లారు.. పోచమ్మ తల్లి ఆలయలంలో మహిళలు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ ఆలయంలో పంబాల వాళ్లు కథ చెప్పి గావు పట్టారు. గ్రామంలోని ప్రజలతో పాటు కుటుంబ సభ్యులు ఉత్సవాలలో పాల్గొని భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.



## ఒలంపియాడ్ టాలెంట్ సెర్చ్ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**కరీంనగర్, మర్చి 7(నినాదం న్యూస్):**
గణితానికి మరాయు సైన్సో ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేక మైన గుర్తింపున్నదని మరియు విజయాలలో కీలకంగా వ్యవహ రిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేం దర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిధిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు తరగతిగదుల్లోని విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా విశ్లేషిస్తు వివిధ అంశాలపట్ల పట్టు సాధించాలని కోరారు. పట్టు సాధించిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా పాఠశాలలో వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలతో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలకు ఎంపిక చేయడమే కాకుండా వారికి అన్నిరకాలుగా వనరులను కల్పించాలని తద్వారా ఉత్తమమైన ఫలితాలు వస్తాయని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు నిపుణుల సమక్షంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి అందులో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులతోపాటు నగదు పారితోషకాలు సైతం అందజేస్తారని చెప్పారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన నేషనల్ టీచర్స్ ఫౌండేషన్ వారు నిర్వహించి నటువంటి,జాతీయ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి జి. సహర్ష్, 6వ తరగతి, బంగారు పతకం ప్రశంసా పత్రం,, డి. చంద్రహాస్, 6వ తరగతి, బంగారు పతకం ప్రశంసా పత్రం, యన్.సహర్ష్, 7వ తరగతి, బంగారు పతకం ప్రశంసా పత్రం, ఇ. లిఖిత్ కుమార్, 7వ తరగతి, రజత పతకం ప్రశంసా పత్రం, కృష్ణ ప్రతీక్, 9వ తరగతి, బంగారు పతకం ప్రశంసా పత్రం, జి. హేమంత్ జాదవ్, 9వ తరగతి, రజత పతకం ప్రశంసా పత్రం జి. సాయి సంహిత్, 8వ తరగతి, బంగారు పతకం జాతీయ స్థాయి 2వ ర్యాంకు.జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్.



# పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేంది

- డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, మర్చి 7(నినాదం న్యూస్):**
రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం. పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన సేవలు మరువలేనివి. దురదృష్టమేమిటంటే... ఆనాటి నుండి నేటి వరకు వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. పైగా మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ప్రతి ఏటా పెరిగే నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల జీత భత్యాలను పెంచడం పరిపాటి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసం.ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం దుర్మార్గం. అట్లాగే డ్రైవర్లకు సైతం ఇదే విధంగా కోత విధించడం ఎంత వరకు న్యాయం.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో 30 వేల 955 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. 2021 జూన్ 11న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ 30 శాతం మేరకు వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు అంటే గత నాలుగేళ్లుగా వేతనాల పెంపు ఊసే లేదు. పైగా దాదాపు 3 వేల మంది శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో ఏకంగా 25 శాతానికిపైగా కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్యగా భావిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ వాటిని చెల్లించడం లేదు. జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా కాళ్ల చెప్పులరిగేలా ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటూ ఉద్యోగులను వేధిస్తున్నారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరం. నేడు మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో భారీగా కోత విధించడాన్ని చూస్తుంటే ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపట్ల కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక భావం అర్థమవుతోంది. తెలంగాణ ప్రజలు విజులు. అన్నీ గమనిస్తున్నారు. తక్షణమే చేసిన పొరపాటును సరిదిద్దుకుని మున్సిపల్ డ్రైవర్లు, శానిటేషన్ వర్క్ ఇన్ స్పెక్టర్ల వేతనాలను సరిచేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరికీ వేతనాలను పెంచాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

- ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపిన జిపి కార్మికులు
- తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఎంపీడీవోకి వినతి పత్రం



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):**
గత నాలుగు నెలలుగా తమకు జీతాలు రావడం లేదని వెంటనే పెండింగ్ జీతాలు అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు. గ్రామపంచాయతీ కార్మికులు తమ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల గత నాలుగు నెలల నుండి పెండింగ్ వేతనాలు ఉన్నాయని కుటుంబాన్ని పోషించలేక అప్పుల బాధలు ఉన్నామని గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని మొండి వైఖరిగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని 60 జీవో ప్రకారం 16 వేల వేతనం ఇవ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా జనవరి నెల నుండి నేరుగా కార్మికుడి అకౌంట్లో డబ్బులు వేస్తామని డిసెంబర్ నెలలో హామీ హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్న కార్మికులకు వేతనాలు అందలేదని ఒక్కొక్క గ్రామపంచాయతీలో రెండు మూడు నెలల నుండి వేతనాలు అందడం లేదు కార్మికులకి కనీస భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదు ప్రతి కార్మికుడికి 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కార్మికుడికి కనీస వేతనం24000 ఇవ్వాలని కార్మికుడు రిటైర్మెంట్ తరువాత ఐదు లక్షల నెక్స్ గ్రేషియా ఇవ్వాలని కార్మికుల్లో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులు పలుసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా ప్రభుత్వం ఇప్పటికీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి వేతనాల కోసమై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి కార్మికులు డిమాండ్ చేశారు లేనట్లయితే కార్మికులు మరో పోరాటానికి సిద్ధమవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు ప్రధాన కార్యదర్శి లద్దు నూరి కుమార్ జనరల్ సెక్రెటరీ మేక మల్ల రాము సంపత్ వాసాల సారయ్య సంజీవ్ రవి రాజ కొమురయ్య రాజు తిరుపతి మైపాల్ రెడ్డి ఉమా వనిత అలీమా స్వప్న రాజమణి.

## కులం పేరుతో దూషించిన కాంట్రాక్టు లైసెన్స్ రద్దు చేయాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

**కరీంనగర్, మార్చి 7(నినాదం న్యూస్ ):**
నగర పాలక సంస్థ ఈఈ రొడ్డ యాదగిరిని డ్యూటీలో ఉన్న యాదగిరిని కులం పేరుతో దూషిస్తూ కూర్చుపై నుండి నెట్టివేసి దాడి చేసిన మున్సిపల్ కాంట్రాక్టర్లపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కాంట్రాక్టు లైసెన్స్ రద్దుచేసి జైల్లో పెట్టాలి. కాంట్రాక్టర్లు పేర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తితో కూడిన డిమాండ్ చేసిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఫిబ్రవరి 19న కరీంనగర్ మున్సిపాల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈఈ రొడ్డ యాదగిరిపై దాడి చేసిన కాంట్రాక్టర్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.ఒక దళిత అధికారిని డ్యూటీలో ఉండంగా దాడికి ప్రయత్నించి కులం పేరుతో దూషించిన కాంట్రాక్టర్లను కఠినంగా శిక్షించి వారి కాంట్రాక్టులను రద్దు చేయాలని మరియు వారి పేరు బ్లాక్ లిస్టులో పెట్టాలని జిల్లా కలెక్టర్ కి డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే కరీంనగర్ నగరపాలక సంస్థలో దళిత ఉద్యోగులు. ఉద్యోగులు ఇబ్బందులకు గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి పురాతన కాకుండా జిల్లా కలెక్టర్ విచారణ జరిపి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని దళిత ఉద్యోగులకు. ఉద్యోగులకు ఈఈ రొడ్డ యాదగిరి ఆఫీసర్ కి రక్షణ కల్పించాలని నగరపాలక సంస్థలో అవినీతిపై విచారణ చేయించి అవినీతి పరులపై చర్య తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా డిమాండ్ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు రక్షణ కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంటుందని గుర్తు చేశారు. లేకుంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా (ఈఈ) రోడ్డ యాదగిరి తరపున న్యాయ పోరాటం చేస్తామని ఒక ప్రకటనలో కుతాడి శివరాజ్ హెచ్చరించారు.



## ఫారెస్ట్ అధికారిని సన్మానించిన టీఎన్జిఓల సంఘం

**కరీంనగర్, మర్చి 7(నినాదం నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా అటవీ శాఖ ఉద్యోగుల ఆఫీసులో సీ హెచ్ బాలామణి ఐ ఎఫ్ స్,డి ఎఫ్ ఓ జిల్లా అటవీ శాఖ అధికారి సమక్షంలో ఆఫీస్ విజిట్ వచ్చిన సీ . శరవణన్ ఐ ఎఫ్ స్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అటవీ సంరక్షణ అధికారి రాజన్న సిరిసిల్ల సర్కిల్ సిద్దిపేటని కరీంనగర్ జిల్లా జేఏసీ అధ్యక్షులు టీఎన్జిఓ ల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి చాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోల కార్యదర్శి సంఘం లక్ష్మణరావు మల్కా రాజేశ్వరరావు సర్దార్ హర్మేందర్ సింగ్ లవ కుమార్ సుమంత్ రావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి పద్మా రెడ్డి అటవీ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిద్దిపేట జిల్లా నరేష్ అటవీ శాఖ ఉద్యోగుల సంఘం కార్యదర్శి జియా సంపత్ అఫ్రోజా అలియా నరేందర్ రావు రామకృష్ణ సాయి చైతన్య శ్రీనివాస్ ప్రేమ్ కుమార్ అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి

- తడి,పొడి చెత్త వేరువేరుగా ట్రాక్టర్ల ద్వారా సేకరించాలి
- మురికి కాల్వలను శుభ్రం చేయాలి
- పన్నులు 100 శాతం వసూలు ప్రత్యేక కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, మార్చి-07(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో మార్చి 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు ఈ నెల 10 నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ డాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు. గ్రామంలోని కాలేజ్ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాలలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, కాలేజ్ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహకానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. గ్రామం లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నర్సరీ క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను ,ఆస్తి పన్ను, ట్రెడ్ లైసెన్స్ ఫీజులు మార్చి 15 లోపు 100 శాతం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామంలోని అన్ని వార్డులలో ఫాగ్గింగ్ చేయించాలని, మాంసాహారం విక్రయించే దుకాణాలలో తాజా వస్తువులు మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నీటి ట్యాంకులను రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ను అందరూ ఎంపీఓలు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ లు,డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

**- మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్**



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అనాథరైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఎల్ఆర్ఎస్ ని 25 శాతం రాయితీ పొందడానికి చివరి తేదీ ఈ నెల 31 దరఖాస్తు చేసుకొని సద్వినియోగ పరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపినారు.. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ యజమానులకు అనుమతి లేని లే అవుట్ లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని, రెగ్యులర్ చేసుకోవడానికి ఈనెల 31 చివరి తేదీ అని, అవకాశాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం మున్సిపాలిటీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని సందేహాలు ఉన్నవారు సెల్ నెంబర్ 8712036360, 8978778074 లను సంప్రదించాలని తెలిపారు..

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జమ్మికుంట, మార్చి 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన మహిళా సాధికారతా విభాగం కన్వీనర్ డాక్టర్ ఎం. శ్యామల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ స్త్రీలు, పురుషులు సమానమేవని స్త్రీలను గౌరవించాలని, సమాజం అభివృద్ధి చెందాలంటే స్త్రీలకు సరైన గౌరవం ఇవ్వాలని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అని చెప్తూ ప్రతి విద్యార్థిని చదువుకొని కుటుంటాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు మహిళల గొప్పతనం తెలిపే పాటలు, నాటికలు వేసి అందరిని అలరించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం, స్టాఫ్ సెకుటరీ డాక్టర్ గణేశ్, కె. మాధవి, కిరణ్ కుమార్, రాజు కుమార్, డాక్టర్ ఇ. రవి, డాక్టరు శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గోన్నారు.

## అభయాంజనేయ దేవస్థానానికి వాటర్ కూలర్ బహుకరణ



**కరీంనగర్, మర్చి 7(నినాదం న్యూస్ ):**
అభయాంజనేయ దేవస్థానానికి భక్తులకు త్రాగునీటి కొరకు తాగు నీటి కొరకు నీళ్ల యంత్రాన్ని కొంజర్ల నవీన్ కుమార్ శ్రీమతి సత్రీప్న 22వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సుమారు 25 వేల రూపాయల వాటర్ కూల ర్ల్ ప్రెజర్ మన అభయాంజనేయ దేవాలయానికి బహుకరించినారు సుసాల గోత్రం కొంజర్ల నవీన్ కుమార్ స్వప్న ఆదినాథ్ శ్రీవత్స మాత మల్లేశ్వరి కుటుంబీకులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు కలగాలని ఆంజనేయస్వామిని వేడుకుంటున్నామని దేవస్థానం అధ్యక్షులు ఆడెపు కమలాకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు కమలాకర్ వేద బ్రాహ్మణులతో పూజలు చేయించి భక్తులకు నీటి సౌకర్యం కల్పించినారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ శ్రీనివాసరావు, వి వినయ్, ఎలగందుల మునీందర్, ఈ అనిల్, మల్లేష్, జి వేణుగోపాల్, బి లక్ష్మణ్, ఆర్ రాధాకృష్ణ, తిరుపతి, సత్యనారాయణ, ఈ రవి, ప్రసాద్ రావు, సత్యనారాయణ రావు,రాజేశ్వరరావు, చింతల కిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో ఇంటిదొంగలు

**గోదావరిఖని,మార్చి07(నినాదం):**

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీపీసీ) సంస్థలో వింత చోటుచేసుకుంది.ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడనేదానికి ఈ సంస్థ కిందిస్థాయి అధికారులు ఉదాహరణగా నిలిచారు.నేరుగా సంస్థకు చేకూరే ఆదాయాన్ని స్థంబింపజేసి సొంత సంపాదనకు తెరలేపారు.అధికారికంగా అప్పజెప్పిన టెండర్ల ఆపరేషన్ సైతం నిలిపివేయించి దళారుల ద్వారా సొంత దుకాణం తెరిచారు.ఇంకా చెప్పాలంటే ఉచితంగా లభించే బూడిదకు రూ 04 నుండి 09 వేలవరకు స్పెషల్ సుంకం వేసి కోట్ల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు. వినడానికి ఇది వింతలా ఉన్నా, వెళ్లి చూస్తే అక్షరాలా నిజమనే తేలుతుంది.




## ఇదీ సంగతి ....

సదరు సంస్థకు చెందిన బూడిద డీ సిల్టేషన్ ప్రక్రియలో భాగంగా అధికారులు టెండర్లు ప్రకటించగా, టన్నుకు రూ 130 చొప్పున 38 ఏజెన్సీల బాధ్యులు 15 లక్షల మెట్రిక్ టన్నులకు టెండర్లు పొందారు.కాగా అప్పటి నుండి మూడు నెల్లవరకు వారికి పనులు అప్పగించకుండా అధికారులు పెండింగ్ లో పెట్టారు.గత నెలలో అధికారులే బూడిద తరలింపు మొదలెట్టినట్లు తెలిసింది.దీనికిగానూ కొందరు దళారులను పాండు వద్ద నియమించుకుని లోడింగ్ పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్నట్లు విమర్శకులు చెబుతున్నారు. ఈ క్రమంలో అధికారులే బూడిద రూపంలో నిత్యం రూ 20 లక్షలు బుక్కుతున్నారనే ఆరోపణలకు అక్కడి ప్రస్తుత పరిస్థితులు అద్దం పడుతున్నాయి.

## సంస్థ ఆదాయం రూ 20 కోట్లకు గండి..

ఇలా ఉండగా సదరు ఈ సిన్సియర్ అధికారులు తమ స్వలాభం కోసం అన్నం పెట్టే సంస్థకే సున్నం పెట్టారనేది తేటతెల్లమవుతోంది.పై విధంగా టెండర్లు పొందిన ఏజెన్సీల ఆపరేషన్ సజావుగా జరిగిఉంటే చెరువు ఖాళీ అవడంతోపాటు సుమారు 21 కోట్ల ఆదాయం సమకూరేదని లెక్కలుచెబుతున్నాయి. మొత్తం 38 ఏజెన్సీలు దక్కించుకున్న 15 లక్షల మెట్రిక్ టన్నుల బూడిద ఆపరేషన్ జరిగితే 12 టైర్ల ఒక్కో లారీకి జీఎస్టీతో కలిపి రూ 3650 వే బిల్లు ఉంటుంది. ఈ లెక్కన 15 లక్షల మెట్రిక్ టన్నుల బూడిదను 60 వేల లారీలు తరలిస్తాయి. తద్వారా ఎన్టీపీసీకి ఈ ఆపరేషన్ లో సుమారు రూ 20 కోట్ల పైన ఆదాయం చేకూరేది. కేవలం అక్రమార్కుల వక్ర బుద్ధి కారణంగా సంస్థ అంత పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోయింది.

## టెండరు వేసిన ఏజెన్సీలకు కుచ్చుటోపి..

ఈ క్రమంలో సంస్థను నమ్ముకుని టెండర్లు వేసి లక్షలు వెచ్చించిన సదరు ఏజెన్సీలకు బూడిదే మిగిలింది.

రూ 72 లక్షల ఇఎమ్ డి,రూ 2 కోట్ల బ్యాంకు డిపాజిట్,రోడ్లకోసం వెచ్చించిన రూ 30 లక్షలు వృధాకాగా, అనుమతులిచ్చిన 08 మిషన్లకు గానూ 03 నెల్ల కిరాయి రూ 57 లక్షలు పై బడింది. కాగా ఈ మొత్తం విధ్వంసంలో బలైంది మాత్రం ఏజెన్సీల బాధ్యులు,నష్టపోయింది ఎన్టీపీసీ సంస్థ అని చెప్పవచ్చు.



## బాధితులకు ఎమ్మెల్యేనే నష్టపరిహారం ఇప్పించాలి

**- బీఆర్ఎస్ సీనియర్ నేత కౌశికహరి**

అన్ని నియమనిబంధనలతో అధికారికంగా టెండర్లు పొందిన కాంట్రాక్టర్లను పనిచేసుకోనీకుండా స్థానిక ఎమ్మెల్యేనే అడ్డుపడ్డడు, పరిసర గ్రామాల ప్రజల్ని ఉసిగొల్పి ఎన్టీపీసీని యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేసిండు. అలా మూడు నెల్లు హోల్డింగ్ లో పెట్టించి లెక్కలు సరిపోగానే తానే దందా షురూ చేయించిండు. కనుక నష్టపోయిన బాధిత కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే బాధ్యతవహించి నష్టపరిహారం ఇప్పించాలి,లేనిపక్షంలో వారికి న్యాయం జరిగేవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపదు.



## తగిన సెక్యూరిటీ కల్పించలేదు..

కేంద్ర స్థాయి సంస్థ అయి ఉండీ బూడిద తరలింపులో మాకు సెక్యూరిటీ కల్పించలేదు.రాజకీయ వొత్తిళ్లకు తలొగ్గి మాకు సహకరించకుండా అన్ని విధాలా నష్టపరిచారు.


**- మరో ఏజెన్సీ బాధ్యుడు ప్రశాంత్**

## అప్పులు చేసి టెండర్లు ..

నమ్మి అప్పులు చేసి టెండర్లు వేసుకుంటే ఎన్టీపీసీ అధికారులు నట్టేటముంచారు. మాకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి,ఎన్టీపీసీ సిఅండ్ ఎండీ లను కలిసి విన్నవిస్తాం



**- బాధిత ఓ ఏజెన్సీ బాధ్యుడు లక్ష్మణ్ రావు**




# 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

హైదరాబాద్ :

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

# త్వరలోనే హామీలు పూర్తి చేస్తాం

గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

**మొదటిపేజీ తరువాయి**



కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడిరచారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడిరచారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

**హైదరాబాద్, నినాదం:**

ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్టమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి.



# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలో చూసిన కష్టాలు మళ్లీ మొదలు

సిద్దిపేట :

ఉమ్మడి రాష్ట్రంలో తాండవించిన మంచినీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ తాగునీటి కష్టాలపై హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫైనల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడిరచారు రాష్ట్రంలో 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్–1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడిరచనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్–2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్–3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడిరచనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

**హైదరాబాద్, నినాదం:**

మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి.

మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం'' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డ్ సాధించిన గాయత్రి విద్యార్థిని




**పెద్దపల్లి, మార్చి 07(నినాదం న్యూస్):**
డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్-ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్స్పైర్ - మనక్ పోటీలలో భాగంగా రోడ్డు ప్రమాదాల ముందస్తు నివారణ అనే అంశంపై చేసిన ప్రయోగానికి గాను పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థిని అమీమా తహ్రీం ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు ఇన్స్పైర్ అవార్డ్ కి ఎంపికైన విద్యార్థిని కి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ తో పాటు రూ.10 వేల నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్థిని అమీమా తహరీమ్ ను అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,గైడ్ టీచర్స్ సదానందం,శరణ్య, రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి భూమి పూజ

### -పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, మార్చి 07 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రం లోని శాస్త్రి నగర్ లో నూత నంగా నిర్మాణం చేపడుతున్న అయ్యప్ప స్వామి దేవాలయ భూమి పూజలో పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని పూజలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆంజ నేయ స్వామి దేవాలయంలో నూత న అయ్యప్ప స్వామి ఆలయానికి భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ, నూత నంగా నిర్మాణం చేపడుతున్న అయ్యప్ప స్వామి దేవాలయం తో ప్రజలందరికీ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని స్వా మివారినీ కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మిట్టపల్లి మురళీధర్,సాయిరి మహేందర్, వేగోళం అబ్బయి గౌడ్, వేగోళం శంకర్ గౌడ్, తో పాటు అ య్యప్ప స్వామి భక్తులు పూజారి గూడ రమేష్ శర్మ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**
జూనియర్ లెక్చరర్ అభ్యర్థులు ఆందోళనబాట పట్టారు. ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టే ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను వరంగల్ కాకతీయ యూనీ వర్సిటీ మొదటి గేట్ వద్ద ఆవిష్కరించారు. 2022లో జూనియర్ లెక్చరర్ల నియా మకం కోసం టీజేపీఎస్సీ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి 2023లో పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1392మంది అభ్యర్థులు హజరయ్యారు. అటు తర్వాత 1:2 పద్దతిలో సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం తుది ఫలితాలు ప్రకటించలేదు. దీంతో అభ్యర్థులు ఆందోళన బాట పట్టగా గత నెల 11న అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి కళాశాలను అలాట్ చేశారు. కానీ ఇప్పటి వరకు అపాయింట్‌మెంట్, ఆర్డర్‌కాపీలు అందించకపోవడంతో మహాధర్నాకు శ్రీకారం చుట్టారు. తమ ఉద్యోగాల కోసం చేపట్టిన మహాధర్నాలో జేఎల్ అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మహిళలకు ఆటల పోటీలు



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 07, నినాదం న్యూస్. :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో ఎస్సీ ఓఏ క్లబ్ నందు మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటిలు అధ్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఆటల పోటీల వల్ల ఆరోగ్యం, పోటితత్వం అలవాడుతుందని, మహిళలందరు కలిసి మెలసి స్నేహ భావంతో పని చేయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని శ్రీమతి వనజా వెంకటయ్య గారు అన్నారు. వారు మహిళలతో కలిసి స్వయంగా ఆటలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు.
ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు తేదీ:- 12.03.2024 బుధవారం రోజున సిఇఆర్ క్లబ్ నందు ఉ. 10 గం.లకు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ సుపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కొఆడినేటర్ బి.దేవరెడ్డి మరియు ఎస్సీఓఏ క్లబ్ సెక్రెటరీ కల్పనా, సభ్యులు సృజన, లతా మరియు ఇతర మహిళలు పాల్గొన్నారు.

## 12న జాబ్ మేళా నిర్వహణ

**పెద్దపల్లి, మార్చి 07(నినాదం న్యూస్):**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని పే టీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 12న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేటిఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్ట్ కు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు 18 నుంచి 40 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మార్చి 12న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7013188805, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని తెలిపారు.

## ఆకనపల్లి పరిధిలో నేడు విద్యుత్ కి అంతరాయం

**గోదావరిఖని ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):**
ఆకనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తులు దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది అని అంతర్గం ఏ ఈ ఆశ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి


- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- పాత ఆసుపత్రి భవనం కూల్చివేతకు పటిష్ట కార్యాచరణ
- మానసిక దివ్యాంగులకు అందించే సహాయం పై నివేదిక తయారు చేయాలి
- పెద్దపల్లి పట్టణంలో విస్తృత పర్యటన



**పెద్దపల్లి,మార్చి07(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శు క్రవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగాపర్యటించారు.పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని,సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను,బండారికుంట లోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని,ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పెద్దపల్లిలోని బండారి కుంటలో ఉన్న మానసిక దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయ కార్యక్రమాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు,పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం, రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం దళారులను ఆశ్రయించవద్దు

- పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- విజయ రమణారావు



**సుల్తానాబాద్, మార్చి 07 (నినాదం న్యూస్):**
ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం దళారులను ఆశ్ర యించవద్దని, ఎవరికి న్యాయ పైసా ఇవ్వకూడద ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణా రావు ఇందిరమ్మ లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు,జూలపల్లి మండలంలోని శివ పల్లి, కోనరావుపేట గ్రామాలల్లో శుక్రవారం నూ తన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి, పూజ నిర్వహించి స్థానిక నాయకులతో కలిసి ఇం డ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అనంతరం ఆయ న మాట్లాడుతూ,మొదటి విడుతగాఎలిగేడు, జూ లపల్లి మండలంలోని శివపల్లి,కోనరావుపేట గ్రా మాలల్లో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జ రిగిందని చెప్పారు.త్వరలోనే పెద్దపల్లి నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలు గేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ఇళ్లను ప్రభు త్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్ల ను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తు న్నట్టుతెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంజూరి కోసం కానీ, బిల్లుల కోసం కానీ దళారు లను ఆశ్రయిం చవద్దని, ఎవరికి కూడా నయాపైసా ఇవ్వవద్దని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నాసా ప్రోగ్రాంలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




**గోదావరి ఖని, మార్చి 07 (నినాదం న్యూస్):**
రామగుండం మండలంలోని ఎన్.టి.పి.సి టౌన్షిప్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు నాసా ఎన్.ఎస్.ఎస్ గెరార్డ్ కె. ఓ'నీల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. రెండు టీం లు టీమ్ ఫేనీస్ - 5 మంది విద్యార్థులు మరియు టీమ్ నెబ్యులా- 8 మంది విద్యార్థులు విజయం సాధించారు. ఇంతటి విజయాన్ని సాధిం చిన విద్యార్థులను మరియు వారికి ప్రోత్సాహాన్ని అందించినటువంటి నాసా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్ వెంకట రమణ, ప్రోగ్రాం ఇంచార్జి- రమేష్ కోడూరి నీ ఏ.జీఎం తిరుపాలు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ జయ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ అభినందించారు. ఫలితాల పట్ల వైస్ ప్రిన్సిపల్ నమ్రత, డీన్ అనిల్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ మరియు అధ్యాపక బృందం ఆనందం వ్యక్తం చేశారు. మునుపటి సంవత్సరం లో ఇద్దరు విద్యార్థినిలు అంజికా రాణా మరియు శ్రేయ దుబే యు.ఎస్.ఎ లోని లాస్‌ఏంజెల్స్ లో ప్రతిష్టాత్మకమైన ఐ.ఎస్.డి సి కాన్ఫరెన్స్ 2024 లో పాల్గొన్నారు.

## యువ నాయకుడు రంజిత్ ఆధ్వర్యంలో సంబరాలు


- ఎన్నికలు ఏవైనా విజయం బిజెపిదే



**గోదావరిఖని ఫిబ్రవరి 07 (నినాదం న్యూస్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో చిన్న మై ల్ అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్కా కోమురయ్య భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా, రామగుండం కార్పొరేషన్ 32 వ డివిజన్ ఇన్చార్జి బొడ్డుపల్లి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ విజయం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని గెలుపొందిన అభ్యర్థుల నాయకత్వంలో పట్టభద్రుల ,ఉపాధ్యాయుల అభివృద్ధికి బిజెపి నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు అబద్ధాలు 66 మోసలతో గద్దనెక్కిన కాంగ్రెస్ కి ఇది చెంపపెట్టు లాంటి ఫలితం అని అన్నారు. అదేవిధంగా జనాలని మోసం చేస్తూ సాట్ల తౌడు పోసి కుక్కల కొట్లాట పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజులలో బుద్ధి చెప్తామని వారు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై బానసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవాన్ని ప్రదర్శించారు. మేధావి వర్గం ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని రంజిత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అదేవిధంగా పార్టీ నాయకులు మామిడి మణికంఠ, కంచర్ల శ్రీకాంత్, బోడ్డుపల్లి భరత్ కుమార్, గులిగం ప్రణయ్ కుమార్, సాగర్ల తేజ, అమీర్ శెట్టి ఆకాష్, దాసరి సన్నీ, మామిడి రమేష్, బొడ్డుపల్లి రవి, జంపాల శ్రీనివాస్, జంపాల రవి తదితరులు పాల్గొన్నారు.

# మంట కలుస్తున్న ప్రజాస్వామ్యం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్నోల్ల కంటే నిరక్షరాస్యులు బెటర్
- డబ్బులతో నడుస్తున్న రాజకీయాలు
- ఓటుకు నోటు ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం




**సుల్తానాబాద్, మార్చి 07 (నినాదం న్యూస్):**
మారుతున్న రాజకీయ పరిమాణాలు చూస్తుంటే భవిష్యత్తులో కోట్లాది డబ్బులు ఉన్నవారికే రాజకీ య భవిష్యత్తు ఉంటుందని ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో నోటుకు ఓటు అమ్ముకొని ప్రజాస్వా మ్యాన్ని మంట కలిపారు.ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లా, మెదక్ జిల్లా ల పట్టాదారుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్నోల్ల కంటే నిరక్షరాస్యులు బెటర్ అని నిరూపించా రు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్షరాస్యత ఉన్నవారు కా దు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేషన్ చేసిన విద్యావంతులు అయినప్పటికీ అక్షరాస్యత లేని వారి కంటే అద్వానస్థితిలో కనిపించారని పలు వురు విమర్శి స్తున్నారు. పట్టాదారుల ఓట్లు మొ త్తం 3 లక్షల 55 వేలు కాగా 2 లక్షల 50 వేల ఓట్లు పోల్ అయ్యా యి. అందులో కొందరు బ్యాలెట్ వె నక భాగం ఓటు వేయడం,మరికొందరు పెన్నులు వాడడం తో 28వేల 686 వందల ఓట్లు చెల్లని ఓ ట్లు రావడం అంటే మనపట్టాదారుల విద్యా విధా నం ఎంత బాగుందో కళ్ళకు కట్టినట్లు చూపించా రు.కనీస అవగాహన లేని విద్యావంతులు ఉన్నా రని నిరూపనఅయింది.అందులో గ్రాడ్యుయేట్స్ కూడా వేల రూపాయలకు ఓట్లను అమ్ముకున్నార ని దానికి సిగ్గు పడాల్సిన పరిస్థితి నెలకొందని ప లువురు ముచ్చటించు కుంటున్నారు.ఈ పరిస్థితి ని బట్టి చూస్తే ప్రజా స్వామ్యం బావితరాలు ఎంత టి దిగజారే పరిస్థితి ఉంటుందో భయ మేసే పరిస్థి తి నెలకొంది. విద్యావంతుల కంటే అక్షరాస్యత లే ని వారే బెటర్ అని నిరూపించారు.డబ్బులతో టికె ట్లు కొనుక్కుని కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఎ న్నికల్లో గెలవడం సాధ్యం అని స్పష్టం చేశారు.పేద మధ్యతరగతి వారు విద్యావంతులు సామాజిక స్పృహ ఉండి పేద వర్గాలకు సేవ చేయాలని ఆలో చన ఉన్నప్పటికీ డబ్బులు లేకపోతే ఎన్నికల్లో పో టీ చేయడం వృధా అవుతుంది అని ప్రస్తుతం జరి గిన ఎమ్మెల్సీ ఎన్నికలు నిరూపించాయి. ప్రజాస్వా మ్య విలువలు కాపాడుకో కలిగే భావితరాల భవి ష్యత్తుకు పునాదులు వేసే పరిస్థితి లేదని పలువు రుమేధావులుమనోవేదననుతెలియజేస్తున్నారు.

## నీటి ఎద్దడిని నివారించాలి

### -మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కి వినతి




**మంథని టౌన్ మార్చి07 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో గత కొద్దిరోజులుగా మిషన్ భగీరథ మంచినీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలకు సింటెక్స్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి ఎద్దడిని నివారించాలని శుక్రవారం విద్యార్థి నాయకుడు డిగంబర్ మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారని డిగంబర్ తెలిపారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు



**మంగపేట, మార్చి 07 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మావోయిస్ట్ లకు వ్యతిరేకంగా బుధవారం రాత్రి వాల్ పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో మంగపేటలోని ప్రధాన కూడళ్ళలో ఈ వాల్ పోస్టర్లు వెలిశాయి. మావోయిస్టులకు వ్యతిరేకంగా ఈ పోస్టర్లను ఎవరు వేసారో అనే విషయం తెలియలేదు. వీటిని ఎవరు వేసారో అనే విషయాన్ని పోలీసులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. కాగా మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలవడం మండలంలో చర్చనీయాంశమైంది.

## మహిళలు అన్నీ రంగాలలో ముందుండాలి

### -ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 07, నినాదం న్యూస్.:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో జీఎం కార్యలయం నందు మహిళా ఉద్యోగులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరి యా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటిలు అధ్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఉద్యోగ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు అన్నీ రంగాలలో ఆర్థికాభివృద్దిలో పురుషులకు సమానంగా మహిళా సాధికారత సాధిస్తూ ముందుకు వెల్లుతున్నారని, మన సంస్థలో కూడా మహిళలను ప్రోత్సహిస్తూ అన్నీ విభాగాలలో కూడా మహిళా ఉద్యోగుల సంఖ్య ఘననీయంగా పెరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు.ఎందులోనూ మహిళలు తక్కువ కాదని సంస్థలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని వారు అన్నారు.
ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 12 వ తేదీన సిఇఆర్ క్లబ్ నందు ఉ. 10 గం.లకు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్)అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సుపర్వైజర్ నరేందర్ రెడ్డి మరియు ఏరియాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన

- రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణీ పూర్తి
- మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం
- కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, మార్చి7(నినాదం న్యూస్) : అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను అధిగమిస్తేనే సాధికారత

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి, మార్చి 7 (నినాదం న్యూస్): ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులకు, భరోసా, సఖి, సిబ్బందికి ఎస్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, డిపిఓ ఫర్హాన, భరోసా కోఆర్డినేటర్ మానస, సఖి కోఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై శ్రీలత, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు

# అవనిపై.. ఆకాశంలోనూ

- అన్నింట్లో అర్ధభాగం ఆడవాళ్లే
- ధరణి ఓపికకు ప్రతిరూపమే మహిళ
- విజయాల్లోనూ మహిళామణులే ముందు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): నిన్న మొన్నటి వరకు వంట గదులకే పరిమితమైన అడవాళ్లు ఈనాడు అన్నింట్లో మేమున్నామని నిరూపిస్తున్నారు. అనేక విధాలుగా కష్టలు భరిస్తూ కన్నీరు పెట్టుకునే మహిళల తీరు మారిపోయింది. ఆనాటి వీర నారీమణల వలె మగవారిని సాటి లేమంటూ అన్ని రంగాల్లో తమ విజయ పంథా మ్రోగిస్తున్నారు. అవని నుంచి ఆకాశం వరకు అన్నింట్లో అర్థభాగాన్ని అందిపుచ్చుకున్నారు. నాటిలా నేల వైపు తలవాల్చి నడవకుండా నింగికి నిచ్చెన వేసే స్థాయికి చేరారు. వేలు పట్టుకు నడిచే దశ నుంచి వేల విజయాలకు నాంది పలుకేలా మారిపోయారు. ఇలాంటి మహిళలెందరో విజయ పథంలో కొనసాగుతున్నారు. తమదైన ముద్ర వేస్తున్నారు. మాతృమూర్తిగా, గృహిణిగా, విలక్షణ పాత్రధారిగా కీర్తిగాంచినా ఇప్పటికీ మగవాళ్ల విజయం వెనుకనే మహిళల ఉనికి కనిపించడం గమనార్హం. కానీ అక్కడక్కడ తమ విజయధంకా మ్రోగించిన వారు ఉన్నారు. 'ఈ క్రమంలో నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులు వేడుకలు నిర్వహించుకోన్నారు.

**విభిన్న పాత్రల కలయికే మహిళ..**


బతుకు ముళ్లబాటలో జతగా నిలిచే స్నేహితురాలిగా, కన్నీళ్లు తుడిచే వేళ తోడబుట్టిన చెల్లెలుగా, వెను నేనున్నానంటూ వెన్ను తట్టి భార్యగా, పురిటి నొప్పుల బాధ తెలియని పురుష జాతికి తల్లిగా నిలుస్తోంది. సమాజానికి మినియేచర్ లాంటి కుటుంబంలో విభిన్న భూమికల్ని సమర్థవంతంగా పోషిస్తూనే పరిపాలనా రంగంలో పురుషులకు ఏ మాత్రం తీసిపోమని మహిళలు నిరూపిస్తున్నారు. రిజర్వేషన్ల వల్ల జిల్లా రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో ఉన్నత పదవులు చేపట్టి తమదైన ముద్రవేస్తున్నారు. మనిషిలో సగమై, మానవ నాగరికతకే మాతృస్తన్యాన్ని అందించి ప్రగతికి పునాదులేసిన పడతి జీవితం ముళ్ల బాటలోనే పయనిస్తోంది. సాధికారిత పేరిట ఊకదంపుడు ఉపన్యాసాలే తప్ప మహిళల స్వాభిమానానికి రక్షణ కరువైన కాలం నడుస్తూనే ఉంది. శక్తి సామర్థ్యాల్లో పురుషులతో పోటీగానే నిలిచి సాటిలేని సమర్థత చాటుకుంటున్నా, విశ్వ సీమలో విజ్ఞాన వివరాలు చేసినా ఆమె దక్షతకు లభించిన గుర్తింపు అంతంత మాత్రమే.

**మహిళా దినోత్సవ నేపథ్యం..**

మహిళల దినోత్సవం నేపథ్యం పరిశీలిస్తే పోరాటాల చరిత్ర కనిపిస్తుంది. శాంతి కోసం ప్రజా స్వామ్యం కోసం సోషలిజం కోసం జరిగిన పోరాటంలో ప్రపంచమంతటా శ్రామిక మహిళలు అంతర్జాతీయంగా ఐక్యత దినోత్సవంగా మార్చి 8 ముందుకు వచ్చింది. 1908 మార్చి 8న న్యూయార్క్లో రిడ్జర్ స్క్వేర్ వద్ద వేలాది మంది కుట్టు పని చేసే మహిళా కార్మికులు పని గంటల కోసం, ఓటు హక్కు కోసం ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శన అప్పట్లో అతి పెద్దది కాగా మహిళల్లో ఉత్సాహం నింపింది. రెండేళ్ల తర్వాత 1910 డెన్మార్క్ లో కోపెన్హాగెన్ అంతర్జాతీయ సోషలిస్టు మహిళల సదస్సు జరిగింది. ఈ సదస్సులో క్లారా జెట్కిన్ మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినంగా జరపాలని నిర్ణయించారు. అప్పటి నుంచి ప్రపంచంలో పలు దేశాల్లో మహిళా దినో త్సవాన్ని గుర్తించినా.. మన దేశంలో మాత్రం 1975, మార్చి 8 నుంచి మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మన దేశంలో మహిళలు తమపై జరుపుతున్న దోపిడీ, దౌర్జన్యాలు వ్యతిరేఖంగా. అత్యాచారాలు, వేధింపులు, వరకట్న హత్యలకు నిరసనగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.



# అంచం అప్సరసే..





వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో అదరగొడుతున్న సోనమ్‌కపూర్

ఈ మధ్య హీరోయిన్స్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తమ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కు వరస ఫొటోషూట్స్‌తో మంచి కిక్కి ఇస్తున్నారు. ఈ క్రమలోనే బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ కూడా తన అందచందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో తన అందాలతో మతిపోగొడుతుంది. మరి వాటిపై ఓ లుక్ వేద్దాం పదండి! బాలీవుడ్ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోయిన్, సోనమ్ కపూర్ గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2007లో సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా అనే సినిమా ద్వారా బాలీవుడ్ వెండితెరపైకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అనిల్ కపూర్ కుమార్తె అయిన ఈ బ్యూటీ అనతి కాలంలోనే వరసగా సినిమాలు చేస్తూ, స్టార్ స్టేటస్ అందుకుంది. తన నటన, అందంతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తన అందంతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో సోనమ్ కపూర్ అదిరిపోయిందంటూ తన ఫ్యాన్స్ నెట్టింట కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా, మీరు కూడా ఈఫొటోస్ పై ఓ లుక్ వేయండి మరి.

# పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నాగచైతన్య దంపతులు



**- హనీమూన్‌కు వెళ్లిన చైతన్య,శోభిత.. ఫొటోలు వైరల్**

'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం తన పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. పెళ్లి అయిన అనంతరం తొలిసారి తన భార్య శోభితా ధూళిపాళ్లతో కలిసి ఇంటర్‌నేషనల్ ట్రిప్ యూరప్ వెకేషన్‌కు వెళ్లగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలను శోభితా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇద్దరి కలిసి ఫుడ్ తింటున్న ఒక ఫొటోను పోస్ట్ చేయడంతో పాటు దీనికి 'వైబ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం వైరలవుతున్న ఈ ఫొటోను మీరు చూసేయండి. సమంతతో విడాకుల అనంతరం చైతూ శోభితాతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లి అయిన అనంతరం నాగ చైతన్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ట్రిప్ వెళ్లకుండా సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసింది ఈ జంట. ఇప్పుడు సినిమాల నుంచి విరామం తీసుకున్న చైతూ తాజాగా హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తుంది. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవల తండేల్‌తో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ప్రస్తుతం విరుపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక సినిమా చేయబోతున్నాడు. మైథాలాజికల్ సైన్స్ ఫిక్షన్‌గా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది.

# నా స్నేహితుడి వల్ల గర్భవతిని అయ్యాను : కుబ్రా



2013లో ఒక రాత్రి తన స్నేహితుడితో.. గడిపిన కారణంగా తాను గర్భవతినయ్యానని కుబ్రా ఆ పుస్తకంలో వెల్లడించింది. ఎవరికీ తెలియకూడదని ఆమె రహస్యంగా గర్భస్రావం కూడా చేయించుకుంది. ఇప్పుడు, దాదాపు 12 సంవత్సరాల తరు వాత, కుబ్రా ఆ సంఘటన గురించి బహిరంగంగా మాట్లాడింది. ఆబార్షన్ చేయాలని ఎందుకు నిర్ణయించుకున్నారో, ఆ సమయంలో ఆమె మానసిక స్థితి ఎలా ఉందనేది వివరించింది. అంతేకాదు రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూకు వెళ్లిన కుబ్రా ఈ విషయం గురించే మాట్లాడింది. తాను గర్భ స్రావం చేసుకోవాలని నిర్ణయించుకున్న పుడు, ఆ కష్ట సమయాన్ని దాటుతున్నప్పుడు తాను మానసికంగా అస్థిరతకు లోనయ్యా అంటూ చెప్పింది. ఆ సమయంలో తాను చాలా సున్నితంగా బలహీనంగా ఉన్నానంటూ ఎమోషనల్ అ యింది. తాను ఆ నిర్ణయం తీసుకోకపోతే.. పుట్టబోయే బిడ్డతో జీవించే ధైర్యం తనకు లేదని.. అది తన మనసుపై గొప్ప ప్రభా వాన్ని చూపిందంటూ వివరించింది. ముందు బాధేసినప్పటికీ.. ఆ తర్వాత తను తీసుకున్న నిర్ణయం సరైదేనని చెప్పింది.

# రెడ్ డ్రెస్‌లో ఫొజులిచ్చిన అందాల భామ శృతిహాసన్



అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ.తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

# కంఫర్ట్ లేదన్నా.. ఫొటోలు తీస్తారా

**- జర్నలిస్టులపై రుక్సార్ ధిల్లాన్ ఆగ్రహం**



టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741